WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత


# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
సోమవారం, 12 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 133
పేజీలు: 08 | వెల: రూ.2:00



## కశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

**ఇరు దేశాలతో కలిసి పనిచేస్తా**
**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్**

భారత్, పాకిస్థాన్ మధ్య సంచలన రీతిలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని ప్రకటించిన 16 గంటల అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు కశ్మీర్ సమస్య పరిష్కారానికి ఇరు దేశాలతో కలిసి పనిచేస్తానని ముందుకొచ్చారు. 'సమస్యాత్మకమైన' కశ్మీర్ వివాదానికి పరిష్కారం

మిగతా 2 లో..



## శ్రీ లక్ష్మీనరసింహస్వామికి జయంతి మహోత్సవ శోభ

యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రీ లక్ష్మీనరసింహస్వామి జయంతి మహోత్సవ శోభతో ఆధ్యాత్మిక పరిమళాలను వెదజల్లింది. ఈ సందర్భంగా నిర్వహించిన గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తుల జయజయధ్వానాలతో మార్మోగింది. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) వెంకట్రావు ఈ కార్యక్రమానికి స్వయంగా నేతృత్వం వహించారు.వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన పలు ఆధ్యాత్మిక సంస్థల ప్రతినిధులు, భక్త సమాజాలకు చెందిన సభ్యులు, సామాన్య

మిగతా 2 లో..

# పీఓకే ముమ్మాటికీ మాదే

## పీఓకే భారత్‌లో భాగమే..

- పీవోకే తిరిగి ఇస్తేనే చర్చలు!
- ఉగ్రస్థావరాలు నేలమట్టం చేశాం
- భారత సైనిక లక్ష్యం నెరవేరింది
- పాక్ గడ్డపై దాడి చేసి సక్సెస్ అయ్యాం
- ఆపరేషన్ సింధూర్ ముగియలేదు
- మధ్యవర్తిత్వం అవసరం లేదు
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- అధికారులతో ఉన్నత స్థాయి సమావేశం

**ఇరు దేశాల మధ్య తీవ్ర ఘర్షణ వాతావరణం కొనసాగుతున్న సమయంలో భారతదేశం సంచలన నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ ఆక్రమించిన కశ్మీర్‌ను అప్పగించాలని సుదీర్ఘ కాల డిమాండ్‌ను తెరపైకి తీసుకువచ్చింది. పీఓకేను అప్పగిస్తేనే భవిష్యత్ చర్చలు అంటూ స్పష్టం చేసింది. ఈ మేరకు మధ్యవర్తిత్వానికి వచ్చిన అమెరికా సహా ఏ దేశం ప్రమేయం అవసరం లేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తేల్చిచెప్పినట్లు తెలుస్తోంది. 'కశ్మీర్ విషయంలో భారత్ వైఖరి ఎప్పుడూ ఒక్కటే. పీవోకేను భారత్‌కు అప్పగించడం తప్ప పాక్‌కు మరో గత్యంతరం లేదు. పీవోకేను అప్పగించడం, ఉగ్రవాదులను సరెండర్ చేయడంపైనే చర్చలు' అని మోదీ స్పష్టం చేసినట్లు సమాచారం. తమకు ఎవరి (అమెరికా) మధ్యవర్తిత్వం అవసరం లేదని ప్రకటించినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.**



ఆపరేషన్ సింధూర్ ద్వారా భారతదేశం సైనిక, రాజకీయ, మానసిక లక్ష్యాలను విజయవంతంగా సాధించిందని కేంద్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు తెలిపారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిస్పందనగా జరిగిన ఆపరేషన్ సిందూర్, పాకిస్తాన్‌తో శత్రుత్వం విషయంలో వ్యూహాత్మక మార్పును సూచిస్తుందని అధికారులు ఏఎన్ఐకి తెలిపారు. కాశ్మీర్ అంశంపై మాకు ఎవరూ మధ్యవర్తి అవసరం లేదని, అది భారత్‌లో భాగమేనని ప్రధాని మోదీ కుండబద్ధలుకొట్టారు.పాకిస్తాన్, పీఓకేలోని బహావల్‌పూర్, మురిద్కే, ముజఫరాబాద్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడులతో భారత సైనిక లక్ష్యం నెరవేరింది. "మేం వారిని మట్టిలో కలిపేశాం. బహావల్‌పూర్, మురిద్కే, ముజఫరాబాద్ ఉగ్రస్థావరాలు నేలమట్టం చేసి, మట్టిలో కలిపేశామని' ప్రధాని నరేంద్ర మోదీ అన్నట్లు సమాచారం.బలమైన దౌత్య చర్యలో భాగంగా 1960 సింధు జలాల ఒప్పందాన్ని సరిహద్దులు దాటిన ఉగ్రవాదం అనే అంశంతో లింక్ పెట్టారు. సరిహద్దు దాటి వచ్చే ఉగ్రదాడులు చేస్తుంటే చూస్తూ కూర్చోకుండా.. ఉగ్రవాద దాడులు ఆగే వరకు ఒప్పందాన్ని సస్పెండ్ చేయాలని భారతదేశం నిర్ణయించింది. పాకిస్తాన్‌కు స్పష్టమైన మానసిక సందేశంఇచ్చినట్లు పేర్కొంది. "మేం పాక్ భూభాగంలోకి ప్రవేశించి మరీ, వారిని ఢీకొట్టాం. వారి గడ్డమీద దాడి చేసి సక్సెస్ అయ్యామని అన్నారు. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై దాడుల అనంతరం తలెత్తిన, ప్రస్తుత పరిణామాలపై.. "భారతదేశం స్పష్టమైన సందేశం ఇచ్చింది. అక్కడ ఎవరూ సురక్షితంగా లేరు. ఇది గతం కంటే కొత్త భిన్నమైన పరిస్థితి. టెక్నికల్, మిలిటరీ మధ్య కొంచెం గ్యాప్ కనిపించింది. ఈ విషయంలో భారతదేశానికి, పాకిస్తాన్ మధ్య భారీ వ్యత్యాసం ఉంది. మనతో పోల్చితే వారు అసలు రేసులో లేరని చెప్పవచ్చు. మన సార్వభౌమాధికారిన్ని ప్రశ్నించేలా ప్రవర్తించడం, ఉగ్రదాడి చేయడంతో భారతదేశం తమకు నచ్చిన తీరుగా ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్ దాడులలో ఎక్కువ శాతం డ్రోన్స్, మిస్సైల్స్, ఫైటర్ జెట్లు విఫలమయ్యాయి అని ప్రధాని మోదీ అన్నారని తెలిపింది.ఆపరేషన్ సింధూర్ కొనసాగుతోందని ఏఎన్ఐ వర్గాలు పునరుద్ఘాటించాయి. "వారు దాడి చేస్తే, మేం ప్రతిదాడి చేస్తాం. వాళ్లు కాల్పులు

మిగతా 2 లో..

### కొనసాగనున్న సింధూ జలాల ఒప్పందం రద్దు

సింధూ నదీ జలాల ఒప్పందం రద్దు నిర్ణయం కొనసాగుతుందని భారత ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ ఒప్పందంపై కాల్పుల విరమణ సమయంలో ఎటువంటి ముందస్తు లేదా



అనంతర షరతులు లేవని స్పష్టం చేశాయి. భారత్, పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారం కుదిరిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ వివరణ ఇచ్చింది.గత కొన్ని రోజులుగా భారత్-పాకిస్థాన్ మధ్య నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితులకు శనివారం తెరపడింది. కాల్పుల

మిగతా 2 లో..

### నేడు భారత్ - పాకిస్తాన్ తొలి సమావేశం

భారత్ -పాక్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో రేపు జరగ నున్న ఇరుదేశాల తొలి సమావేశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం సరిహద్దుల్లో నిశ్శబ్ద వాతావరణం నెలకొన్నప్పటికీ, ఇరు దేశాల మధ్య జరగనున్న తొలి శాంతి చర్చలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. రేపు మధ్యాహ్నం 12 గంటలకు ఇరు దేశాల మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్స్ స్థాయిలో ఈ చర్చలు జరగనున్నాయి. అయితే, ఈ చర్చలు ప్రస్తుతానికి కేవలం కాల్పుల విరమణకు మాత్రమే పరిమితం కానున్నాయి. ఇతర ముఖ్యమైన అంశాలపై తదుపరి దశలో చర్చలు జరిగే అవకాశం ఉంది.భారత్ ఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. రక్షణ బలగాలను పూర్తి స్థాయిలో అప్రమత్తం చేస్తూ నే, వ్యూహాత్మక మౌనం పాటిస్తోంది. పాకిస్తాన్ ఒకవేళ దాడులకు పాల్పడితే, వాటికి దీటుగా ప్రతిదాడులు చేయాలని భారత రక్షణ బలగాలకు స్పష్టమైన ఆదేశాలు జారీ

మిగతా 3 లో..



## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు విడుదల

### టాప్ 10 ర్యాంకుల్లో అబ్బాయిలే

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం (మే 11న) విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొత్తం 2,20,326 మంది రిజిస్టర్ చేసుకోగా 2,07,190 మంది హాజరు కాగా.. 1,51,779 మంది క్వాలిఫై అయ్యారు. అమ్మాయిలు 73.88 శాతం, అబ్బాయిలు 72.79 శాతం క్వాలిఫై కాగా, ఓవరాల్ ఉత్తీర్ణత శాతం 73.26 శాతం నమోదైంది. ఇంజినీరింగ్ విభాగంలో టాప్ 10 ర్యాంకులు అబ్బాయిలే సొంతం చేసుకున్నారు. అయితే ఏపీకి చెందిన విద్యార్థి టాప్ ర్యాంకర్‌గా నిలిచాడు. టాప్ 3 ర్యాంకులూ ఏపీ విద్యార్థులను వరించాయి. ఏపీలోని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన పల్లా భరత్‌చంద్రకు ఫస్ట్ ర్యాంకు, నంద్యాల జిల్లా వాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన సూర్యకార్తీక్ మూడో ర్యాంకు సాధించారు. హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన ఎం లక్ష్మీభార్గవ్‌కు 4వ ర్యాంకు, మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ (హైదరాబాద్)కు 5వ ర్యాంకు,

మిగతా 3 లో..



## వివాదంలో తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు

- ఇంటి నుంచి విడుదల చేస్తారా?
- 77 ఏళ్లలో ఎప్పుడూ ఇలా జరగలేదు
- మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శలు

తెలంగాణ ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎప్‌సెట్ రిజల్ట్స్ విడుదలయ్యాయి. ఆ ఫలితాల విడుదల తీవ్ర వివాదస్పదమైంది. రాజకీయ దుమారానికి తెరలేపింది. అధికారిక కార్యాలయంలో.. భవనాల్లో.. నివాసాల్లో విడుదల చేయాల్సి ఉండగా.. ముఖ్యమంత్రి తన సొంత నివాసంలో విడుదల చేయడం

మిగతా 3 లో..

## బట్టలిప్పి గుంజీలు తీయిస్తా

- రేవంత్‌ను విమర్శిస్తే ఊరుకోబోం
- ఈటలవి నల్లికుట్ల రాజకీయాలు
- ఈటలపై జగ్గారెడ్డి తీవ్ర విమర్శలు



సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మరోసారి ఇటువంటి 'లూజ్ కామెంట్స్' చేస్తే సహించేది లేదని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఈ ఈటల పాగల్ గాడు అయ్యిండు... అన్నీ బేవకూఫ్ చేష్టలు చేస్తున్నాడు అంటూ మండిపడ్డారు. ఆదివారం నాడు గాంధీ భవన్‌లో ఏర్పాటు చేసిన

మిగతా 3 లో..

## ఘనంగా మురళి నాయక్ అంత్యక్రియలు

అమరవీరుడు మురళి నాయక్ అంత్యక్రియలు ఆదివ్వరం ఉదయం పూర్తయ్యాయి,సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాలో ప్రభుత్వ అధికారుల వాంఛనాలతో వీరజవాను మురళీనాయక్ అంత్యక్రియలు పూర్తి అయ్యాయి. మురళీనాయక్ కుటుంబం వద్దకు మంత్రులు పవన్, లోకేశ్, సవిత, అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్, ఇతర ప్రముఖులంతా హాజరయ్యారు. వీరజవాన్ మురళీనాయక్‌కు నివాళు లర్పించారు. మురళీ నాయక్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రులు హామీ ఇచ్చారు.మురళీనాయక్ కుటుంబా నికి రూ.50 లక్షల ఆర్థిక సాయాన్ని ప్రభుత్వం తరపున అందిస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. మురళీనాయక్ పార్థివదేహానికి నివాళులర్పించ డానికి వచ్చిన మంత్రి లోకేశ్, మురళి నాయక్, కుటుంబానికి అండగా ఉంటామని, ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. అదే విధంగా జిల్లాలో మురళీనాయక్ స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ఈ సందర్భంగా తెలిపారు. అంతేకాకుండా మురళీ నాయక్ తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని నిర్ణయించినట్లు లోకేశ్ అన్నారు.గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు కల్లితండాను మురళీనాయక్ తండాగా మారుస్తామని లోకేశ్ పేర్కొన్నారు. చిన్న వయసులో మురళీనాయక్ మృతి బాధాకరమని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.



## భారత బలగాలు బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రయోగించాయి

- 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారు
- రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి



భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్ దాడుల్లో బలగాలు తమ టార్గెట్స్‌ను ఏ తప్పిదం లేకుండా ఛేదించాయి. అది కూడా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్లో దాడులు జరిపి 9 ఉగ్రవాద స్థావరాలను తునా తునకలు చేశాయి. ఈ దాడిలో 100 మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సైతం వెల్లడించారు. మంగళవారం

మిగతా 2 లో..



## కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు

- ఉగ్రవాదుల ఏరివేతకే ఆపరేషన్ సిందూర్
- 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా భారత్ దాడి
- సంపూర్ణంగా నేలమట్టం చేసి మట్టిలో కలిపేశాం
- పుల్వామా ఉగ్రవాదులు హతమయ్యారు
- లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ వెల్లడి
- ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తాం..
- 100 మంది ఉగ్రవాదులు హతం
- కరాచీ పోర్టుపై దాడికి సిద్ధం..
- భారత నేవీ వైస్ అడ్మిరల్ ప్రమోద్

ఉగ్రవాదుల స్థావరాలను, శిక్షణా శిబిరాలను నాశనం చేయాలన్న స్పష్టమైన సైనిక లక్ష్యంతో ఆపరేషన్ సిందూర్‌ను రూపొందించామని లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేసి విధ్వంసం చేశాం. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 5 ఉగ్రవాద శిబిరాలపై దాడిచేసి సంపూర్ణంగా నేలమట్టం చేసి మట్టిలో కలిపేశాం. అందుకు సంబంధించిన ఆధారాలను సైతం తీసుకొస్తామనిలెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ అన్నారు. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే, పాకిస్తాన్ తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. వైస్ అడ్మిరల్ ఏఎన్ ప్రమోద్, లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్,

మిగతా 2 లో..

# సంపాదకీయం

## పాక్ మేకపోతు గాంభీర్యం

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్ధిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్ధిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ధి చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ధి చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వహంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్థాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవావాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్సహించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోందని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేకపోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.



# పీఓకే ముమ్మాటికీ మాదే

**మొదటిపేజీ తరువాయి..**

జరిపితే, మేం మిస్సైల్స్ తో తగిన రీతిలో బదులిస్తాం. పాకిస్తాన్ వైమానిక స్థావరాలపై భారత్ దాడి చేయడం కీలక మలుపు అని త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ చర్చించారు. రెండు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు, విదేశాంగ మంత్రుల మధ్య ఎలాంటి చర్చలు జరగలేదు. సైనిక కార్యకలాపాల డైరెక్టర్ జనరల్స్ మధ్యే చర్చ జరిగిందని ఏఎన్ఐ నివేదించింది. ది న్యూ యార్క్ టైమ్స్‌లోని ఒక నివేదిక ప్రకారం.. ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో ఫోన్లో మాట్లాడారు. "పాకిస్తాన్ ఏదైనా దాడి చేస్తే, మా రియక్షన్ భయంకరంగా, మరింత బలంగా, విధ్వంసకరంగా ఉంటుందని" చెప్పారని ఏఎన్ఐ వర్గాలు తెలిపాయి. మురిద్కే, బహావల్‌పూర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై దాడి తర్వాత భారతదేశం కీలక హెచ్చరికలు పంపింది. భారత్ కేవలం ప్రధాన కార్యాలయాలపై దాడి చేస్తుంది. చిన్న చిన్న ఉగ్ర శిబిరాల జోలికి వెళ్లం. మేం బాధితులను, నేరస్థులను ఒకటి చూడలేమని ప్రపంచానికి భారత్ స్పష్టం చేసిందని అన్నారు.ఇంటెలిజెన్స్ పక్కా సమాచారం, ప్లానింగ్‌తో ఉగ్రవాదుల శిబిరాలపై దాడులు జరిగాయి. రాహీం యార్ ఖాన్ వైమానిక స్థావరం (పాకిస్తాన్‌లో) రన్‌వే పూర్తిగా నేలమట్టమైందని సమాచారం. చక్లాల్లో ఉన్న పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ బేస్ నూర్ ఖాన్ కూడా తీవ్రంగా దెబ్బతిందని తెలుస్తోంది. కశ్మీర్ భారత్‌కు చెందిన ప్రాంతం. దేశంలోని ఓ భాగం. దానికి ప్రత్యేకమైన స్థానం ఉంది. మనం పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ (పాక్) ను త్వరలో తిరిగి హస్తగతం చేసుకోవడం తప్ప మాట్లాడటానికి మరేం లేదు. ఒకవేళ పాకిస్తాన్ ఏమైనా చర్చలు జరపాలని భావిస్తే.. అది కేవలం ఉగ్రవాదులను అప్పగించడం అయితే మాట్లాడతాం. ఈ వివాదాలపై మధ్యవర్తిత్వం చేయడానికి భారత్‌కు ఎవరూ అవసరం లేదు" అని కేంద్రం సంకేతాలు ఇచ్చిందని ఏఎన్ఐ నివేదించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, పాకిస్తాన్ మధ్య కశ్మీర్ విషయాన్ని మధ్యవర్తిత్వం చేయాలని సూచించిన తర్వాత మోదీ ప్రభుత్వం నుంచి ఈ మెస్సేజ్ బయటకు వచ్చింది..భారతదేశం, పాకిస్తాన్ కాల్పుల విరమణకు అంగీకరించి, ప్రకటన చేసిన మరుసటిరోజైన ఆదివారం నాడు ప్రధాని నరేంద్ర మోదీ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, %చీూా% అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన అధిపతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.శనివారం రెండు దేశాల మధ్య ఏర్పడిన అవగాహన తరువాత పాకిస్తాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందని భారతదేశం ఆరోపించింది. కాల్పుల విరమణ ప్రకటన తరువాత చిన్న దాడులు జరిగాయని.. సరిహద్దు ప్రాంతాల్లో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని చర్చించారు.

# కాల్పుల విరమణ ఉల్లంఘిస్తే తీవ్ర పరిణామాలు

**మొదటిపేజీ తరువాయి..**

ఎయిర్ మార్షల్ ఏకే భారతి, మేజర్ జనరల్ ఎస్ఎస్ శార్దా మీడియాతో మాట్లాడారు.ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేసిన 26 మంది అమాయకులను దారుణంగా హతమార్చిన విధానం మీ అందరికీ తెలుసు. ఆ భయంకరమైన దృశ్యాలను, దేశ ప్రజలు చూసిన కుటుంబాల బాధను, భారత సాయుధ దళాలపై, అమాయక పౌరులపై ఇటీవల అనేక దాడులు జరిగాయి. ఉగ్రదాడులకు పాల్పడినవారిని, అందుకు ప్లాన్ చేసిన వారిని శిక్షించడానికి, ఉగ్రవాదులకు కేంద్రాలుగా మారిన శిబిరాలు, వారి శిక్షణా కేంద్రాలను నామరూపాలు లేకుండా చేయాలన్న లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్‌ను రూపొందించారని రాజీవ్ ఘాయ్ పేర్కొన్నారు. 9 ఉగ్రవాద శిబిరాలపై జరిపిన దాడుల్లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. వీరిలో %×జ%814 హైజాక్, పుల్వామా ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు యూసుఫ్ అజార్, అబ్దుల్ మాలిక్ రవూఫ్, ముదాసిర్ అహ్మద్ లాంటి వారు హతమయ్యారు. పాకిస్తాన్ నియంత్రణ రేఖను దాటి కాల్పులు జరిపి కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అమాయక పౌరులపై పాక్ ఆర్మీ కాల్పులు జరపడంతో తీవ్ర ప్రాణ నష్టం వాటిల్లింది. కొన్నిచోట్ల భారత సైన్యం కాల్పులు తిప్పికొట్టింది. మే 7-10 తేదీల మధ్య ఎల్‌ఓసీ వద్ద భారత సైన్యం జరిపిన కాల్పులు, దాడుల్లో 35 నుంచి 40 మంది పాక్ సైనికులు మరణించారని' డీజీఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ తెలిపారు.భారత బలగాలు పాక్, పీఓకేలోని ఉగ్రవాదులు, వారి స్థావరాలే లక్ష్యంగా దాడులు జరిపాం, కానీ పాకిస్తాన్ మాత్రం అమాయక పౌరులను లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడిందని ఐఏఎఫ్ ఎయిర్ మార్షల్ ఏకే భారతి తెలిపారు. ప్రతి దశలోనూ పాక్ ఆటలు కట్టించాం, మేం



ప్రతిదాడి చేయడానికి సిద్ధంగా ఉన్నామని ప్రత్యర్థులకు తెలిపేందుకు లాహోర్, గుజ్రవాలాలోని వారి రాడార్ వ్యవస్థపై దాడి చేశామన్నారు.
మే 9 రాత్రి పాకిస్తాన్ సముద్ర సరిహద్దులోకి ప్రవేశించి, దాని సైనిక స్థావరాలను, కరాచీ ఓడరేవు వంటి ప్రధాన స్థావరాలను దాడి చేయడానికి భారత నావికాదళం పూర్తిగా సిద్ధంగా ఉందని నేడు ప్రమోద్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల కోసం నేవీ వేచి చూసిందని డిజిఎన్ఓ ప్రమోద్ అన్నారు.భారత నావికాదళానికి చాలా బలం ఉందని, ఇవన్నీ సులభంగా చేయగలదని వైస్ అడ్మిరల్ ప్రమోద్ అన్నారు. అదే సమయంలో, పాకిస్తాన్ ఒక్క తప్పుడు అడుగు వేసినా, మన స్పందన ఎలా ఉంటుందో దానికి తెలుసు' అని డిజిఎన్ఓ ప్రమోద్ హెచ్చరించారు. వివరాల్లోకి వెళితే నేడు ఆదివారం త్రివిధ దళాలు సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించి పరిస్థితిపై పూర్తి సమాచారం ఇచ్చాయి. ఈ సందర్భంగా నేవీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ నావల్ ఆపరేషన్స్ (%ణ+చీూ%) వైస్ అడ్మిరల్ %ూ.చీ% ప్రమోద్ ఈ విలేకరుల సమావేశంలో పాల్గొని పలు విషయాలు పంచుకున్నారు. వైస్ అడ్మిరల్ ఎఎన్ ప్రమోద్ మాట్లాడుతూ, 'ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు అమాయక పర్యాటకులపై పిరికితనంతో దాడులు చేసిన తర్వాత, భారత నావికాదళానికి చెందిన క్యారియర్ బ్య టిల్ గ్రూప్, ఉపరితల దళాలు, జలాంతర్గాములు, విమానయాన ఆస్తులను వెంటనే పూర్తి పోరాట సంసిద్ధతతో సముద్రంలోకి మోహరించామని తెలిపారు. ఉగ్రవాద దాడి జరిగిన 96 గంటల్లోపు అరేబియా సముద్రంలో తాము పాకిస్థాన్ పై దాడికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మా దళాలు ఉత్తర అరేబియా సముద్రంలో మోహరించబడి ఉన్నాయి, మేము టార్గెట్ ఎంచుకున్న సమయంలో సముద్రంలో పాకిస్థాన్ ప్రధాన భూభాగంలోని కరాచీతో సహా ఇతర ఎంపిక చేసిన లక్ష్యాలను ఛేదించగల పూర్తి సంసిద్ధత , సామర్థ్యంతో ఉన్నామని తెలిపారు. భారత నావికాదళ మోహరింపు కారణంగా పాకిస్థాన్ నేవీ, వైమానిక దళాలను డిఫెన్స్ లో ఉంచవలసి వచ్చిందని తెలిపారు. మా ప్రతిస్పందన మొదటి రోజు నుండే సమతుల్యంగా, దూకుడుగా లేకుండా , బాధ్యతాయుతంగా ఉంది. మనం చెప్పుకుంటున్నట్లుగా, పాకిస్తాన్ చేసే ఏదైనా శత్రు చర్యకు నిర్ణయాత్మకంగా స్పందించడానికి భారత నావికాదళం సముద్రంలో మోహరించబడి ఉంటుందని తెలిపారు. సైన్యం తరపున డిజిఎంఓ లెఫ్టినెంట్ జనరల్ రాజీవ్ ఘాయ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, భారత సైన్యం పాకిస్తాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుందని అన్నారు. వారు డ్రోన్ దాడులు చేసినప్పటికీ, భారతదేశం తగిన సమాధానం ఇచ్చింది. ఈ ప్రతీకార చర్యలో పాకిస్తాన్‌లోని అనేక వైమానిక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఈ చర్యలో అతని సైనికులు , అధికారులు 35-40 మంది కూడా మరణించారని తెలిపారు.

# కశ్మీర్ సమస్య పరిష్కారానికి కృషిచేస్తా

**మొదటిపేజీ తరువాయి..**

కనుగొనేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అయితే, కశ్మీర్ తమ అంతర్భాగమని, ఈ విషయంలో మూడో పక్షం మధ్యవర్తిత్వాన్ని తాము అంగీకరించబోమని న్యూఢిల్లీ మొదటి నుంచి స్పష్టం చేస్తూ వస్తున్న సంగతి తెలిసిందే. ట్రంప్ తాజా ప్రతిపాదనపై భారత ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక స్పందన వెలువడాల్సి ఉంది."భారత్, పాకిస్థాన్ బలమైన, అచంచలమైన నాయకత్వ పటిమకు నేను గర్విస్తున్నాను. ఎంతో మంది మరణానికి, విధ్వంసానికి దారితీసే ప్రస్తుత



దూకుడును ఆపాల్సిన సమయం ఆసన్నమైందని వారు గ్రహించినందుకు వారి బలం, వివేకం, దృఢత్వానికి నా అభినందనలు. లక్షలాది మంది అమాయక ప్రజలు చనిపోయి ఉండేవారు! మీ ధైర్యమైన చర్యలతో మీ వారసత్వం ఎంతగానో పెరిగింది" అని ట్రంప్ తన సొంత సోషల్ మీడియా వేదిక 'ట్రూత్ సోషల్'లో పోస్ట్ చేశారు. "ఈ చారిత్రక, వీరోచిత నిర్ణయానికి అమెరికా సహాయపడటం గర్వకారణం. చర్చల్లో లేనప్పటికీ, ఈ రెండు గొప్ప దేశాలతో వాణిజ్యాన్ని గణనీయంగా పెంచుతాను. అదనంగా, 'వేయి సంవత్సరాల' తర్వాత కశ్మీర్‌కు సంబంధించి ఒక పరిష్కారం లభిస్తుందేమో చూడటానికి మీ ఇద్దరితో కలిసి పనిచేస్తాను" అని పేర్కొన్నారు.నిన్న మధ్యాహ్నం భారత్, పాకిస్థాన్‌లు తక్షణమే పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకరించాయని ట్రంప్ ప్రకటించారు. ఇరు దేశాల మధ్య కొన్ని గంటల క్రితమే తీవ్రస్థాయిలో కాల్పులు జరిగిన నేపథ్యంలో ఈ ప్రకటన ఆశ్చర్యం కలిగించింది. అమెరికా మధ్యవర్తిత్వంతో సుదీర్ఘ చర్చల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇరు దేశాలు ఇంగితజ్ఞానం, గొప్ప తెలివితేటలు ప్రదర్శించాయని ట్రంప్ అభినందించారు.కాగా, ఈ పరిణామాలపై ఒక ప్రముఖ అంతర్జాతీయ వ్యవహారాల విశ్లేషకుడు మైఖేల్ కుగెల్‌మన్ చేసిన ట్వీట్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. "ట్రంప్ భారత్, పాకిస్థాన్‌ల గురించి మళ్లీ పోస్ట్ చేశారు. ఈసారి కశ్మీర్‌పై 'పరిష్కారం' కోసం వారితో కలిసి పనిచేస్తానని ఆయన అంటున్నారు. వావ్. ఇది ఆయన మొదటి టర్మ్‌లో ఇరుపక్షాలూ కోరుకుంటే కశ్మీర్‌పై మధ్యవర్తిత్వం చేస్తానన్న ఆయన మునుపటి ఆఫర్ల కంటే మరింత ముందుకు వెళుతుంది" అని కుగెల్‌మన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహస్వామికి జయంతి మహోత్సవ శోభ

**మొదటిపేజీ తరువాయి..**

భక్తులు పెద్ద సంఖ్యలో గిరి ప్రదక్షిణలో పాల్గొన్నారు. గోమాతను ముందుంచుకుని, జాతీయ పతాకాన్ని చేతబూని, స్వామివారి నామస్మరణ చేస్తూ, భక్తి ప్రపత్తులతో కొండ చుట్టూ తిరిగి ప్రదక్షిణ పూర్తిచేశారు. భక్తుల కోలాహలంతో యాదగిరి కొండ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణంతో



నిండిపోయాయి.గిరి ప్రదక్షిణ ముగించుకున్న అనంతరం భక్తులందరూ కొండపైకి చేరుకుని ప్రధాన ఆలయంలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో వెంకట్రావు మాట్లాడుతూ నరసింహ జయంతి ఉత్సవాల్లో భాగంగా గిరి ప్రదక్షిణ నిర్వహించడం ఆనవాయితీ అని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు.

# భారత బలగాలు బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రయోగించాయి


**మొదటిపేజీ తరువాయి..**

అర్ధరాత్రి దాటిన తరువాత 9 ఉగ్రవాద కేంద్రాలపై జరిపిన దాడి విజయవంతంగా పూర్తి కావడంతో ఆపరేషన్ సిందూర్ లో భారత బలగాలు ఏ ఆయుధాలను, ఏ క్షిపణులను వాడారు, ఏ టెక్నాలజీ వినియోగించారని చర్చ జరుగుతోంది. భారత్, పాక్ దేశాలు కాల్పుల విరమణ ప్రకటించిన తరువాత ఓ సంచలన నివేదిక వెలుగుచూసింది. ఆపరేషన్ సిందూర్ లో భారత బలగాలు బ్రహ్మోస్ మిస్సైల్ వినియోగించారని శనివారం విడుదలైన ఓ రిపోర్టులో ఉంది. పాకిస్తాన్ సైతం భారత్ ముమ్మాటికీ బ్రహ్మోస్ క్షిపణులను తమపై దాడికి వినియోగించిందని ఆరోపించింది. ఉద్దేశపూర్వకంగా పాకిస్తానే ఆ రిపోర్టులు రిలీజ్ చేసిందని భారత్ భావిస్తోంది. భారత బలగాలు బ్రహ్మోస్ మిస్సైల్స్ వాడటం ద్వారా లక్ష్యాలను వందకు శాతం ఛేదించాయని పాకిస్తాన్ విదేశాంగ ఓ ప్రకటనలో పేర్కొంది. హామర్ అనే గగనతతం నుంచి ఉపరితలం మీదకు ప్రయోగించే మిస్సైల్ వినియోగించినట్లు రిపోర్టులు వచ్చాయి. దాంతో పాటు స్కాల్ప్ అనే లాంగ్ రేంజ్ గగనతల క్రూయిజ్ మిస్సైల్ వాడి ఉగ్రవాదుల శిబిరాలలో పాక్ లోని కొన్ని టార్గెట్స్ ఛేదించారని ప్రచారం జరిగింది. భారత వైమానికి దళాలు రాఫెల్ ఫైటర్ జెట్స్ నుంచి హామర్, స్కాల్ప్ మిస్సైల్స్‌ను విజయవంతంగా ప్రయోగించి ఉంటాయని మరికొన్ని రిపోర్టులు ఉన్నాయి. బ్రహ్మోస్ అనేది లాంగ్ రేంజ్ లక్ష్యాలు ఛేదించగల క్రూయిజ్ మిస్సైల్. యుద్ధ విమానాల నుంచి దీనిని భూ ఉపరితలం, గగనతలం, నీళ్లలోనూ ప్రయోగించే అవకాశం ఉంది.భారత్ బ్రహ్మోస్ క్షిపణులతో దాడులకు దిగినందునే తాము యూనైటెడ్ నేషన్స్ ఛాప్టర్ ఆర్టికల్ 51 ప్రకారం ఆత్మరక్షణ కోసం ఎదురుదాడి చేశామని పాకిస్తాన్ వాదిస్తోంది. ఆ కారణంగానే పాకిస్తాన్ సైన్యం సరిహద్దుల్లో భారత్ నగరాలపై దాడులు చేయాల్సి వచ్చిందని వితండవాదం చేస్తోంది. ఆపరేషన్ సిందూర్ లో భాగంగా బ్రహ్మోస్ మిస్సైల్స్ వినియోగించినట్లు భారత్ ఎలాంటి ప్రకటన చేయలేదు. పాకిస్తాన్ చేసిన ఆరోపణలపై భారత్ స్పందించలేదు. తమ వద్ద ఉన్న అత్యాధునిక మిస్సైల్స్ అవసరం లేకుండానే పాక్, పీఓకేలోని టెర్రరిస్ట్ క్యాంపులను టార్గెట్ చేసి లేపేసామని మాత్రం భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. భారత్ మాత్రం ఎస్400 ద్వారా, ఆకాష్ ద్వారా పాక్ చేసిన దాడులను విజయవంతంగా ఎదుర్కొంది. ఇదే విషయాన్ని భారత బలగాలు చెబుతున్నాయి. ఎస్400 సుదర్శన చక్రంలా సరిహద్దులో పాక్ డ్రోన్లు, మిస్సైల్స్, ఫైటర్ జెట్ల పని పట్టిందని తెలిసిందే.బ్రహ్మోస్ క్షిపణిని భారతదేశం, రష్యా కలిసి రూపొందించాయి. దీని పరిధి 700 కిలోమీటర్ల వరకు ఉంటుంది. బ్రహ్మోస్ ఇప్పటివరకు ఎప్పుడూ విఫలం కాలేదు. ఆ మిస్సైల్‌కు భారతదేశంలోని 'బ్రహ్మపుత్ర నది' పేరు, రష్యా 'మాస్కో' ను కలిపి 'బ్రహ్మోస్' గా పేరు పెట్టారు. ఈ మిస్సైల్ కోసం భారతీయ కంపెనీ పాత్ర 51 శాతం ఉండగా, రష్యా కంపెనీ 49 శాతం పాత్ర పోషించింది. దీనికి మేనేజింగ్ డైరెక్టర్ భారతీయుడు కాగా, రెండో అధికారి రష్యాకు చెందినవారని సమాచారం.పాక్ వరుస డ్రోన్ దాడులు, కాల్పులకు పాల్పడటంతో భారత బలగాలు రావల్పిండిలోని నౌర్ ఖాన్ ఎయిర్‌ఫోర్స్ బేస్ మీద, పంజాబ్ లోని షిర్కోట్ రఫీఖి ఎయిర్‌బేస్, పంజాబ్ ఛక్వాల్ లోని మురీద్ ఎయిర్‌బేస్ క్యాంప్ మీద భారత బలగాలు అటాక్ చేసి తమ సత్తా చూపాయి. వాటితో పాటు స్కర్దు, బోలారి, జాకోబాబాద్, సర్గోధాలోని ఎయిర్ బేస్‌లు సైతం ధ్వంసమయ్యాయని సమాచారం. తమ దేశంలో ఉగ్రదాడులు చేయనంత వరకే శాంతి మంత్రాన్ని జపిస్తామని, పాక్ హద్దు మీరితే భారత బలగాలు బుద్ధి చెబుతాయని హెచ్చరించారు.

## కొనసాగనున్న సింధూ జలాల ఒప్పందం రద్దు

**మొదటిపేజీ తరువాయి..**

విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఈ మేరకు భారత విదేశాంగశాఖ వెల్లడించింది. శనివారం సాయంత్రం 5గంటల నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినట్లు ప్రకటించింది.ఇరుదేశాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంఏ) స్థాయిలో ఇరుదేశాల మధ్య చర్చలు జరిగాయని భారత విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ తెలిపారు. పాకిస్థాన్ డీజీఎంఓ భారత డీజీఎంఓకు ఫోన్ చేసిందని చెప్పారు. కాల్పుల విరమణకు ఇరు దేశాల సైనికాధికారులు అంగీకరించారని వెల్లడించారు. శనివారం సాయంత్రం 5గంటల నుంచి సీజ్ ఫైర్ అమల్లోకి వచ్చిందని స్పష్టం చేశారు. భూ, గగన, సముద్రతలాల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ కొనసాగుతుందని చెప్పారు. మే 12న భారత్, పాక్ డీజీఎంవోలు మళ్లీ చర్చలు జరుపుతాయని వెల్లడించారు.సింధూ, దాని ఉపనదుల జలాలను పంచుకోవడానికి వరల్డ్ బ్యాంకు మధ్యవర్తిత్వంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఒప్పందం 1960లో కుదిరింది. ఈ ఒప్పందంపై అప్పటి భారత ప్రధాని నెహ్రూ, పాకిస్థాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ సంతకాలు చేశారు. ఈ డీల్ ప్రకారం సింధు ఉప నదుల్లో తూర్పున పారే రావి, బియాస్, సట్లెజ్ నదులపై భారత్ కు హక్కులు లభించాయి. సింధూ నదితోపాటు దాని పశ్చిమ ఉపనదులైన జీలం, చీనాబ్ లపై పాకిస్థాన్ కు హక్కులు దక్కాయి.ఒప్పందం ప్రకారం సింధూ నదీ జలాలను ఒక దేశం మరొక దేశానికి నీటిని కేటాయించాలి. అయితే సింధూ నదీ వ్యవస్థ నుంచి భారత్ 20 శాతం నీటిని, మిగిలిన 80 శాతాన్ని పాకిస్థాన్ ఉపయోగించుకోవచ్చు. అయితే పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో శత్రు దేశం పాక్‌ను దెబ్బకొట్టేందుకు భారత్ సింధూ నదీ జలాల ఒప్పందాన్ని రద్దు చేసింది.



## మే 15నుండి కాళేశ్వరం త్రివేణి సరస్వతి పుష్కరాలు

కాళేశ్వరం త్రివేణి సరస్వతి పుష్కరాలు మే 15 - మే 26, 2025 తేదీన జరుగబోతున్నాయి.ప్రతి 12 ఏళ్లకోసారి వచ్చే ఈ మహా పుష్కర మహోత్సవాన్ని తెలంగాణ ప్రభుత్వం ఎంతో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహిస్తోంది. త్రివేణి సంగమంలో పుణ్యస్నానానికి, ఆధ్యాత్మిక ఆరాధనలకు వచ్చే లక్షలాది భక్తులకు దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భారీ స్థాయిలో అన్ని వసతులను ఏర్పాటు చేసింది..ఈ పుష్కరాల్లో ప్రతిరోజూ సరస్వతీ హోమం, రుద్ర హోమం మరియు ప్రత్యేక పూజలు %-% ప్రముఖ పీఠాధిపతుల సమక్షంలో జరగబోయే ఈ చారిత్రక మహోత్సవంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని కోరుకుంటున్నాన మంత్రి కొండా సురేఖ తెలిపారు.



## గ్రామ సభలోనే ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేయాలి

ప్రభుత్వం ఇచ్చిన జి.ఓ 7 ప్రకారం గ్రామ సభలోనే జరగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.నిజామాబాద్ జిల్లా పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం ఏర్పాటై 17 నెలలు అయ్యింది. ప్రతి అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇస్తే ప్రజలు నమ్మి ఓట్లేసినారు. ....దసరా, సంక్రాంతి అని బూటకపు మాటలు చెబుతూ వాయిదా వేస్తున్నారు.. ఇప్పటి వరకు ఒక్క ఇంటి నిర్మాణం చేపట్టలేదు. జిల్లాలో 1లక్ష 80 వేల మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు. ...కాంగ్రెస్ నేతలు ఇళ్లలో కూర్చొని 70 వేల మంది అర్హులను ఎంపికచేశారు.అందరికీ ఇల్లు వస్తాయని అందరినీ నమ్మించారు. ... గ్రామ సభలో 70 వేల మందిలో చాలామంది అనర్హులైన వారికి ఇచ్చారని ప్రజలు గొడవ చేశారు. అయినా కాంగ్రెస్ నేతలు సిఫారసు చేసిన వాళ్ళకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయింపు చేస్తున్నారు. ... జిల్లాలో 70 వేల మంది అర్హులు అని వాళ్లే చెప్పి, ఇప్పుడు 17 వేల మందికి ఇస్తున్నట్లు ప్రకటించారు.ఈ 17 వేల మందిని గ్రామ సభలో కాకుండా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటిలో కూర్చుని ఎంపిక చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లలో ఎవరు అర్హులో దరఖాస్తు చేసుకున్న వారిలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఇచ్చిన జీ.ఓ నంబర్ 7 ప్రకారం అర్హుల జాబితా గ్రామ సభలో పెట్టి ఎంపిక చేయాలని ఉంది. అర్హత జాబితా తర్వాత లబ్ధిదారులను గ్రామ సభ ద్వారా అంగీకారం తెలిపిన వాళ్లకు జిల్లా కలెక్టర్ మంజూరు చేయాలి. ... గ్రామ సభల ద్వారానే ఎంపిక చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకు ఒక్క గ్రామ సభ పెట్టలేదు. కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్లలో జాబితా ఫైనల్ అవుతున్నది. ఇంటికి రూ. 50 వేలు ఇచ్చిన వాళ్ళకే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నారు. ... ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ జీ ఓ 7 ప్రకారమే గ్రామ సభలో చేసిన సిఫారసు లనే కలెక్టర్ ఫైనల్ చేయాలి. కాంగ్రెస్ నేతలు ఫైనల్ చేస్తే, పేదలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాను. ... న్యాయంగా ఇల్లు రావాల్సిన వాళ్లకు గులాబీ కార్యకర్తలు అండగా నిలవండి. ఇందిరమ్మ ఇళ్ళు రాని వాళ్ళతో తహశీల్దార్ కార్యాలయం,గ్రామ పంచాయతీ ల ముందు నిరసన తెలపాలి.గ్రామ సభ ద్వారానే లబ్ధిదారులను ఎంపిక డిమాండ్ చేయాలి. ... రాజీవ్ యువ వికాస్ ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు రూ. లక్ష నుంచి 4 లక్షలు ఇస్తామని చెప్పారు. రాజీవ్ యువ వికాస్ కూడా కాంగ్రెస్ కార్యకర్తలకు, డబ్బులు ఇచ్చిన వాళ్లకు ఇవ్వబోతున్నారు. పక్కా ప్లాన్ చేశారు. 6500 కోట్ల రూపాయలు నేరుగా కాంగ్రెస్ నేతల జేబులు నింపేందుకు ఈ పథకం తీసుకున్నారు. ... పదేళ్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే రాజీవ్ యువ వికాస్ పథకం, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మినరల్ డెవలప్ మెంట్ చైర్మన్ ఈరవత్రి అనిల్ బహిరంగంగా చెప్తున్నారు. 12 వేల కోట్ల ఇందిరమ్మ ఇళ్లు, రూ.6500 కోట్లు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు సొమ్ము దారాదత్తం చేస్తున్నారు. ప్రజల సొమ్ము ఎవడిదని కాంగ్రెస్ పార్టీ నేతలు జేబులో నింపుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నిధులు మీ పార్టీ కార్యకర్తలు కు ఇచ్చుకుంటే అభ్యంతరం లేదు. ఇది తెలంగాణ ప్రజల సొమ్ము అర్హులైన పేద ప్రజలకే చెందాలి.రాజీవ్ యువ వికాస్, ఇందిరమ్మ ఇళ్ల లిస్ట్ గ్రామ సభల్లోనే ఫైనల్ చేయాలి. ... గ్రామ సభలు పెట్టకుండా పెట్టినట్లు రికార్డుల్లో రాసి, కాంగ్రెస్ నేతలు చెప్పిన వాళ్ళ పేర్లు రాసి కలెక్టర్ కు పంపితే జి.ఓ నెంబర్ 7 కు విరుద్ధంగా చట్టానికి విరుద్ధంగా నడుచుకున్న %ఫీఆణా% ,పంచాయతీ సెక్రటరీ అధికారులను కోర్టుకు ఈడుస్తాము. ఆందోళన చేపడతాం. ... వడ్ల కొనుగోలు మందకొడిగా సాగుతుంది. రైస్ మిల్లర్లు అన్ లోడ్ చేయడం లేదు. సన్నపు వడ్లు తీసుకోవడం లేదు. 10 లక్షల మెట్రిక్ టన్నులు సేకరణ చేయాలి. 7 లక్షల 50 మెట్రిక్ టన్నులు సేకరణ చేశారు. ఇంకా 1లక్ష 50 మెట్రిక్ టన్నులు కల్లాల్లో ఉన్నాయి. 1లక్ష 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం లారీల్లో ఉన్నాయి. 17 వేల మెట్రిక్ టన్నులు తరుగు కింద తీసేసారు. రైస్ మిల్లర్లు దోచుకుంటున్నారు. కలెక్టర్ చొరవ తీసుకుని తొందరగా ధ్యానం సేకరణ చేయాలి. ... 45 రోజులు అయినా కొనుగోళ్లు పూర్తి కావడం లేదు. రూ.500 సన్న వడ్లకు బోనస్ ఇస్తామన్నారు. ఇప్పటికి 45 రోజులైనా ఒక్క రైతుకు బోనస్ అందలేదు. అన్ని రకాల వడ్లకు రూ. 500 బోనస్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేస్తున్నాం. ... ధాన్యం కొనుగోలు పై సీఎం ఒక్కసారి కూడా రివ్యూ పెట్టలేదు. అందాల పోటీల కోసం పదిసార్లు రివ్యూ పెట్టిన రేవంత్ రెడ్డి బుద్ధి తెచ్చుకుని వరి ధాన్యం కొనుగోలు పై చర్యలు తీసుకోవాలి. మీడియా సమావేశంలో మాజీ జెడ్పి చైర్మన్ విఠల్ రావు,నుడా మాజీ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,సత్య ప్రకాష్,సుదాం రవిచందర్,నవీద్ ఇక్బాల్ మరియు %దీ=ా% సీనియర్ నాయకులు రాజగౌడ్,ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు
# విడుదల



మొదటిపేజీ తరువాయి..

సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (హైదరాబాద్) 6వ ర్యాంకు, రష్మిత్ బండారి (హైదరాబాద్) 7వ ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు 8వ ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (హైదరాబాద్)కు 9 ర్యాంక్, కొమ్మ కార్తీక్ (మేడ్చల్)కు 10వ ర్యాంకు వచ్చినట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు.టీజీ ఎప్‌సెట్ ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మొత్తం 87.82 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. 86762 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా, వీరిలో 81198 మంది పరీక్షకు హాజరుకాగా, 71309 మంది ఉత్తీర్ణత సాధించారు. మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డి అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగంలో టాప్ ర్యాంకర్‌గా నిలిచారు. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్యకు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు 3వ ర్యాంకు, సాయినాథ్ (వనపర్తి జిల్లా కొత్తకోట)కు 4వ ర్యాంకు, బ్రాహ్మణి (మాదాపూర్)కి 5వ ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు 6వ ర్యాంకు, అఖిరా నందన్‌రెడ్డి (నిజాంపేట)కు 7వ ర్యాంకు, భానుప్రకాష్ రెడ్డి (సరూర్‌నగర్)కి 8వ ర్యాంకు, శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు 9వ ర్యాంకు, అద్దుల శశికరణ్ రెడ్డి (బాలాపూర్)కి 10వ ర్యాంకు సాధించారు.

## వివాదంలో తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..



వివాదానికి దారితీసింది. గతంలో ఏ ముఖ్యమంత్రులు ఇలా సొంత నివాసాల నుంచి ఫలితాలు విడుదల చేయలేదు. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి హరీశ్ రావు స్పందిస్తూ.. రేవంత్ రెడ్డి వైఖరిని ఖండించారు. '77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో పోటీ పరీక్షల ఫలితాలను ఏ ముఖ్యమంత్రి కూడా తమ ఇంటి నుంచి విడుదల చేయలేదు. ఇది రేవంత్ రెడ్డి అహంభావానికి నిదర్శనం' అని మాజీ మంత్రి హరీశ్ రావు తెలిపారు. ఎప్‌సెట్ లో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు చెబుతూనే రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఎప్‌సెట్ ఫలితాలపై 'ఎక్స్' వేదికగా స్పందించారు.న 'తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఎప్‌సెట్ 2025 ఫలితాలను జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి విడుదల చేయడం రేవంత్ రెడ్డి అహంభావం, పాలన మీద, విద్యార్థుల మీద ఉన్న చులకన భావాన్ని తెలియజేస్తుంది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి, మంత్రులు కూడా 77 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో పోటీ పరీక్షల ఫలితాలను తమ ఇంటి నుంచి విడుదల చేయలేదు' అని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు గుర్తుచేశారు. 'అయితే కమాండ్ కంట్రోల్ కేంద్రం నుంచి లేక జూబ్లీహిల్స్ ప్యాలెస్ నుంచి పాలన కొనసాగించే రేవంత్ రెడ్డి పోలీసులను పని చేసుకోనివ్వడం లేదు, ఇటు అధికారులను పని చేయనివ్వడం లేదు' అని మండిపడ్డారు. అసలు సచివాలయం ముఖం చూడడం లేదని.. ప్రజా పాలన అంటే ఇదేనా?? అని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రశ్నించారు.

## బట్టలిప్పి గుంజీలు తీయిస్తా

మొదటిపేజీ తరువాయి..

మీడియా సమావేశంలో జగ్గారెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తన నల్లికుట్ల రాజకీయాలు మానుకోవాలి. హద్దులు మీరి నువ్వు మాట్లాడావు, అందుకే నేను కూడా హద్దులు దాటి సమాధానం చెప్పాల్సి వస్తోంది. అసలు, ఈటలను తిట్టడానికే ఈ ప్రెస్ మీట్ పెట్టాను" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజల సమస్యల గురించి ఈటల ఏనాడూ మాట్లాడలేదని, కేవలం రాజకీయ విమర్శలకే పరిమితమయ్యారని ఆయన ఆరోపించారు.బీజేపీలో ఆశించిన పదవులు దక్కకపోవడంతో ఈటల రాజేందర్ తీవ్ర నిరాశ, నిస్పృహలతో ఉన్నారని జగ్గారెడ్డి ఎద్దేవా చేశారు. "గంజాయి తాగిన వ్యక్తిలా, ఒక సైకోలా ఈటల ప్రవర్తిస్తున్నాడు. పదవి రాలేదన్న ఫ్రస్టేషన్‌లోనే ఆయన ఇలా మాట్లాడుతున్నారు" అని విమర్శించారు. బూతులు మాట్లాడే వారికి బూతులతోనే సమాధానం చెప్పాల్సి వస్తుందని జగ్గారెడ్డి స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దయతలచి ఈటల వ్యాఖ్యలను పట్టించుకోకుండా వదిలేస్తున్నారేమో కానీ, తాము మాత్రం అలాంటి వ్యాఖ్యలను ఉపేక్షించేది లేదని జగ్గారెడ్డి హెచ్చరించారు. "మళ్ళీ ఇంకోసారి ముఖ్యమంత్రి గురించి గానీ, కాంగ్రెస్ పార్టీ గురించి గానీ తగని రీతిలో మాట్లాడితే నడిరోడ్డు మీద బట్టలు విప్పి గుంజీలు తీయిస్తాం" అంటూ తీవ్ర పదజాలంతో జగ్గారెడ్డి హెచ్చరికలు జారీ చేశారు. ఈటల తన పరిమితుల్లో ఉండి మాట్లాడటం నేర్చుకోవాలని సూచించారు. అంతకుముందు హైదరాబాద్ శివారు బాచుపల్లిలోని పూజిత అపార్ట్‌మెంట్‌కు హైకోర్టు ఆదేశాల మేరకు అధికారులు కూల్చివేత నోటీసులు జారీ చేసిన ఘటన తీవ్ర రాజకీయ దుమారానికి దారి తీసింది. ఈ విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ నిన్న హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు.ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక పెద్ద శాడిస్ట్, సైకో. ప్రజలను ఇబ్బందులకు గురిచేయడంలోనే ఆయన ఆనందం పొందుతున్నారు. రాష్ట్రంలో తుగ్లక్ ప్రభుత్వం నడుస్తోంది. ప్రజల జోలికి వస్తే ఖబడ్దార్," అంటూ తీవ్ర పదజాలంతో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఉన్నప్పటికీ, క్షేత్రస్థాయి వాస్తవాలను సీఎం గమనించడం లేదని, తన చుట్టూ ఏం జరుగుతుందో కూడా ఆయనకు తెలియడం లేదని దుయ్యబట్టారు. "ఇప్పటికైనా వాస్తవాలు తెలుసుకుని వ్యవస్థను సరిదిద్దుకోవాలి. ప్రజల జీవితాలతో చెలగాటమాడేవారు ఎవరూ బాగుపడరు" అని హితవు పలికారు.

## నేడు భారత్ -పాకిస్తాన్ తొలి సమావేశం

మొదటిపేజీ తరువాయి..

చేయబడ్డాయి. మరోవైపు, వీసాల రద్దు , సింధు జలాల ఒప్పందం రద్దు వంటి ఆంక్షలు కొనసా గనున్నాయి. రాబోయే రోజుల్లో భారత్ మరిన్ని ఆంక్షలను చర్చల ద్వారా పాకిస్తాన్‌పై విధించే అవకాశం ఉంది.పాకిస్తాన్ జాతీయ భద్రతా సలహాదారు స్వఫోన్ చేసి కాల్పుల విరమణ ప్రతిపాదన చేయడం గమనార్హం. ఇటీవల జరిగిన పరిణామాల్లో పాకిస్తాన్ భారీ మూల్యం చెల్లించు కుంది. భారత వైమానిక దాడుల్లో 11 పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ధ్వంసమయ్యాయి. ప్రతిదాడుల్లో పాకిస్తాన్ యొక్క ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ కూడా తీవ్రంగా నష్టపోయాయి. పాక్ ఆక్ర మిత కాశ్మీర్‌లోని 9 తీ వ్రవాద స్థావరాలను కూడా భారత్ ధ్వంసం చేసింది. భారత వైమానిక మెరుపు దాడుల్లో ఐదుగురు కరుడు గట్టిన తీవ్రవాదులు హత మయ్యారు.సైనికపరంగా పాకిస్తాన్ ఊహించని స్థాయిలో నష్టపోయింది.అమెరికా మధ్యవర్తిత్వం , అంతర్జాతీయ ద్రవ్య నిధి ద్వారా పాకిస్తాన్‌కు 1 బిలియన్ డాలర్ల రుణ మంజూరు వంటి అంశాలు కూడా పొరుగు దేశంపై ఒత్తిడి తెచ్చాయి. అంత ర్జాతీయంగా ఒంటరిగా మారిన పాకిస్తాన్‌కు ప్రపంచ దేశాల నుండి మద్దతు కరువైంది. సైనిక చర్యలను నిలుపు దల చేయాలని ఇరు దేశాలు నిర్ణయించుకున్న తర్వాత, చైనా పాకిస్తాన్ యొక్క సార్వభౌమాధి కారాన్ని కాపాడుతామని ప్రకటన చేయడం విశేషం. మరింత నష్టపోకుండా ముందు జాగ్రత్త పడిన పాకిస్తాన్, చర్చల ద్వారా శాంతికి చేతులు చాచింది.

# పాకిస్థాన్‌కు జరిగిన అపర నష్టం

### పాక్ వైమానిక స్థావరాలు నేలమట్టం

పహల్గామ్ ఉగ్రవాద దాడి తర్వాత భారీ సైనిక దాడిలో భాగంగా, మే 10న నాలుగు ప్రధాన పాకిస్తాన్ వైమానిక దళ (%ూాఖీ%) స్థావరాలపై భారత ఆర్మీ ఖచ్చితమైన వైమానిక దాడులను ప్రారంభించింది. తాజాగా భారత




త్రివిధ దళాలు విడుదల చేసిన ఉపగ్రహ చిత్రాలు పాకిస్థాన్‌కు జరిగిన అపర నష్టాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. పహల్గామ్‌లో 25 మంది పర్యాటకులు, ఒక స్థానిక కాశ్మీరీ మృతి చెందిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. ఇందులో భాగంగా పాకిస్తాన్ తోపాటు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (%ూశీఖ%) లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మెరుపు దాడి చేసింది భారతీయ సైన్యం. ఈ దాడుల తర్వాత, ఉగ్రవాదంపై పాకిస్తాన్ వైఖరికి సంబంధించి శక్తివంతమైన సందేశాన్ని అందించే లక్ష్యంతో ఈ నిర్ణయాత్మక చర్య తీసుకుంది భారత్.సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించి దాడులు చేసినట్టు చెప్పింది భారత సైన్యం. అందుకు సంబంధించిన మ్యాప్‌లు, ఫోటోలను విడుదల చేసింది. భారత్ దాడులతో వణికిపోయిన పాకిస్తాన్.. మనదేశంలో పౌరులే లక్ష్యంగా దాడులకు పాల్పడింది. అయితే శత్రుదేశం అందుకు తగిన మూల్యం చెల్లించుకుంది. ఈ నెల 8, 9వ తేదీల్లో భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ విఫలయత్నం చేసింది. డ్రోన్లు, మానవరహిత విమానాలను భారత్‌పై ప్రయోగించింది. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పాక్ డ్రోన్ దాడులకు కౌంటర్‌గా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు చేసింది భారత్. మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో పెద్ద ఎత్తున కమ్యూనికేషన్ వ్యవస్థ, భవనాలు, పలు నిర్మాణాలు దెబ్బతిన్నాయి. భారత ప్రైవేట్ సంస్థ , చైనా కంపెనీ నుండి వచ్చిన హై-రిజల్యూషన్ ఉపగ్రహ చిత్రాలు భారత దాడి తర్వాత జరిగిన పరిణామాలను గ్రాఫికల్‌గా వివరిస్తున్నాయి. ఈ దాడులు ఖచ్చితమైన ఖచ్చితత్వాన్ని సాధించడానికి గాలి నుండి ప్రయోగించిన క్రూయిజ్ క్షిపణులను , బహుశా బ్రహ్మోస్‌ను ఉపయోగించుకున్నాయని భావిస్తున్నారు. %ూాఖీ% మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆధారాలు వెల్లడిస్తున్నాయి: ఈ వైమానిక స్థావరం అత్యంత తీవ్రమైన ప్రభావాలలో ఒకటిగా దెబ్బతింది. %ఖూాఔౌూాాజజు% ఇమేజరీ స్పష్టంగా ఒక ప్రధాన హ్యాంగర్‌ను చూపిస్తుంది. ఇది ధ్వంసమైన రన్‌వేకి సమీపంలో ఉండటం వల్ల త్వరిత ప్రతిచర్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నారు. నిర్మాణ శిథిలాలు విస్తృత ప్రాంతంలో స్పష్టంగా చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. పిఎఎఫ్ షాబాజ్ (జాకోబాబాద్): భారత క్షిపణులు ఈ స్థావరాన్ని ఖచ్చితంగా ఢీకొట్టాయి. దీని వలన ప్రధాన ఆప్రాన్‌పై ఉన్న హ్యాంగర్‌కు తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ చిత్రాల నుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఎటిసి) భవనానికి స్వల్ప నష్టం జరిగిందని అంచనా. మే 10 దాడుల తర్వాత కొద్దిసేపటికే వెలువడిన ఛాయాచిత్రాలు, తరువాత ఉపగ్రహ వీక్షణల ద్వారా ధృవీకరించారు. రన్‌వే తోపాటు చుట్టుపక్కల నిర్మాణాలు భారీగా పెద్ద తిన్నట్లు సూచిస్తున్నాయి. ఈ దాడుల ఉద్దేశ్యం స్థావరం, కార్యాచరణ సామర్థ్యాన్ని పరిమితం చేయడమేనని భారత ఆర్మీ తెలిపింది.మిజావిజన్ విడుదల చేసిన చిత్రాలు ఈ కీలకమైన బేస్ వద్ద భారతదేశం ప్రాథమిక లక్ష్యాలు గ్రౌండ్ సపోర్ట్ వెహికల్స్, అవసరమైన మౌలిక సదుపాయాలు దెబ్బ తిన్నట్లు చూపిస్తున్నాయి. ఎయిర్‌బేస్ లాజిస్టిక్స్, సపోర్ట్ సిస్టమ్‌లను నిర్వీర్యం అయ్యాయి. తద్వారా దాని కార్యాచరణ సంసిద్ధతను దెబ్బతీయడం దీని లక్ష్యం అని స్పష్టంగా తెలుస్తుంది. దాడుల ఉపగ్రహ చిత్రాలు విడుదలైన తర్వాత, పాకిస్తాన్ వాయుసేన ఆస్తులను నేరుగా దాడి చేయడం ద్వారా, ఉగ్రవాదానికి భవిష్యత్తులో ఎదురయ్యే ప్రతిస్పందనలు దౌత్య మార్గాలకే పరిమితం కాకుండా ప్రత్యక్ష, గణనీయమైన సైనిక చర్యను కలిగి ఉంటాయని భారతదేశం పాకిస్తాన్‌కు సంకేతాలిచ్చిందని రక్షణ విశ్లేషకులు సూచిస్తున్నారు. మరోవైపు నోటితో ఔనని.. చేతలతో కాదని చెప్పే రకం పాకిస్తాన్. కాల్పుల విరమణ ప్రకటించిన కొద్ది గంటలకే తన వక్రబుద్ధి చూపించింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి మనపై దాడులకు తెగబడింది. కానీ పాక్ బుద్ధి బాగా తెలిసిన భారత ఆర్మీ.. ఏమాత్రం దానికి చాన్స్ ఇవ్వలేదు. దాయాది కుట్రలను భగ్నం చేస్తూ.. ఎల్‌వోసీ వెంబడి 24 గంట పాటు కాపు కాస్తోంది.సరిహద్దుల్లో ఇప్పటికీ ఉద్రిక్తతలు తగ్గలేదు. గత కొన్ని రోజులుగా లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద ఉద్రిక్తతలు తారాస్థాయిలో ఉన్నాయి. పాకిస్తాన్ ఆర్మీ కాల్పుల ఉల్లంఘనలకు తెగబడి భారత గ్రామాలపై మోర్టార్ దాడులు చేసింది. జమ్ము కాశ్మీర్‌లోని పూంచ్, రాజౌరి, కుప్వారా, బారాముల్లా జిల్లాల్లో పాక్ ఆర్మీ ఫిరంగులతో దాడులు చేసింది. ఈ దాడుల్లో పౌరులు, సైనికులు ప్రాణాలు కోల్పోయారు. భారత సైన్యం వెంటనే స్పందించి పాక్ దాడులకు తగిన రీతిలో బదులిచ్చింది. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా భారత్ పాక్ ఉగ్రవాద లాంచ్‌ప్యాడ్‌లను ధ్వంసం చేసింది. యాంటీ ట్యాంక్ గైడెడ్ మిస్సైళ్లతో పాక్ ఆర్మీ బేస్‌లు లక్ష్యంగా చేసుకుని భారత్ దాడులు చేసింది.మరోవైపు భారత్, పాకిస్తాన్ డైరెక్టర్ జనరల్స్ ఆఫ్ మిలిటరీ ఆపరేషన్స్ మధ్య చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ప్రకటించాయి. అయితే, ఒప్పందం జరిగిన కొద్ది గంటల్లోనే పాకిస్తాన్ తన ఒప్పందాన్ని ఉల్లంఘించింది. రాత్రి సమయంలో భారత సరిహద్దు గ్రామాలపై మళ్లీ కాల్పులకు తెగబడింది. ఈ దాడుల్లో పాక్ ఆర్మీ డ్రోన్లు, మిస్సైళ్లను కూడా ఉపయోగించినట్లు తెలుస్తోంది. భారత వైమానిక రక్షణ వ్యవస్థ ఈ డ్రోన్లను కూల్చివేసి పాక్ పన్నాగాన్ని భగ్నం చేసింది.పాక్ తీరును ఎండగడుతూ.. హెచ్చరికలు పంపింది భారత్. పాకిస్తాన్ ఏమాత్రం రెచ్చగొట్టే చర్యలకు పాల్పడినా ఊరుకునేది లేదని స్పష్టం చేసింది. విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంక్ పాక్ తీరు దేశాల మధ్య శాంతిని భంగపరిచేలా ఉందని మండిపడ్డారు. భారత సైన్యం పాక్ చర్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తోంది. సరిహద్దుల్లో ఏ చిన్న కదలిక జరిగినా గుర్తించేందుకు అత్యాధునిక రాడార్ వ్యవస్థలు, డ్రోన్లను ఉపయోగిస్తోంది. పాకిస్తాన్ వైఖరి మారినట్లు కనిపిస్తున్నప్పటికీ భారత్ ఏమాత్రం చాన్స్ తీసుకునేందుకు సిద్ధం లేదు. సరిహద్దు గ్రామాల్లో నివసిస్తున్న ప్రజలకు భద్రత కల్పించేందుకు అదనపు బలగాలను మోహరించింది. సైనికులు రాత్రిపూట కూడా గస్తీ కొనసాగిస్తున్నారు. లైన్ ఆఫ్ కంట్రోల్ వద్ద నిశ్శబ్దం నెలకొన్నప్పటికీ ఉద్రిక్తతలు మాత్రం ఇంకా కొనసాగుతున్నాయి. భారత సైన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉందని, పాకిస్తాన్ చర్యలకు తగిన సమాధానం ఇచ్చేందుకు వెనుకాడబోదని స్పష్టం చేసింది.సరిహద్దుల్లో శాంతి నెలకొనాలంటే పాకిస్తాన్ తన వైఖరిని మార్చుకోవాల్సిన అవసరం ఉంది. భారత్ ఎప్పుడూ శాంతిని కోరుకుంటుంది, కానీ తన భూభాగ సమగ్రత విషయంలో రాజీ పడదు. ఈ ఉద్రిక్తతల నడుమ ప్రజలు భయాందోళనలో ఉన్నారు. సరిహద్దు ప్రాంతాల్లో జీవనం సాధారణ స్థితికి చేరేందుకు ఇంకా కొంత సమయం పట్టవచ్చు.

## ఐరాసలో పాక్‌ను ఎండగట్టనున్న భారత్

### పాక్ పై పక్కా ఆధారాలతో ఐరాస ముందుకు..

ఉగ్రవాదం విషయంలో పాకిస్థాన్ ద్వంద్వ వైఖరిని ప్రపంచం ముందు మరోసారి ఎండగట్టేందుకు భారత్ సిద్ధమైంది. ముఖ్యంగా కశ్మీర్‌లో హింసకు పాల్పడుతున్న లష్కరే తోయిబా అనుబంధ సంస్థ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్)ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించాలని కోరుతూ, ఇందుకు సంబంధించిన బలమైన ఆధారాలతో త్వరలో ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ)కి ఒక ప్రతినిధి బృందాన్ని పంపనుంది.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో 26 మంది అమాయక పౌరుల మృతికి కారణమైన ఉగ్రదాడిని ఖండిస్తూ యూఎన్ఎస్‌సీ విడుదల చేసిన ప్రకటనలో టీఆర్ఎఫ్ పేరును చేర్చకుండా పాకిస్థాన్ అడ్డుకుందని భారత్ తీవ్రంగా ఆరోపించింది. ఈ దాడికి తామే బాధ్యులమని టీఆర్ఎఫ్ రెండుసార్లు ప్రకటించుకున్నప్పటికీ, పాక్ దౌత్యపరంగా ఉగ్రసంస్థలకు అండగా నిలుస్తోందని ఈ చర్య స్పష్టం చేస్తోందని భారత వర్గాలు పేర్కొన్నాయి. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దు తర్వాత పుట్టుకొచ్చిన టీఆర్ఎఫ్, లక్షిత హత్యలు, ఉగ్రవాదుల నియామకం, ఆయుధాల అక్రమ రవాణా వంటి అనేక హింసాత్మక కార్యకలాపాలకు పాల్పడుతోందని భారత్ ఆరోపిస్తోంది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 1267 (1999) కింద ఏర్పాటైన... ఐసిల్ (దాయెష్) మరియు అల్-ఖైదా ఆంక్షల కమిటీగా కూడా పిలువబడే ప్రత్యేక కమిటీ వచ్చే వారం సమావేశం కానుంది. ఈ కమిటీ ఉగ్రవాద నిర్మూలనకు, ముఖ్యంగా ఐసిల్, అల్-ఖైదా మరియు వాటితో సంబంధం ఉన్న వ్యక్తులు, సంస్థలపై ఆంక్షల అమలును పర్యవేక్షిస్తుంది. ఈ సమావేశంలో టీఆర్ఎఫ్‌ను ఉగ్రవాద సంస్థగా అధికారికంగా గుర్తించి, దాని సభ్యులపై ఆంక్షలు, ప్రయాణ నిషేధాలు విధించాలని భారత్ డిమాండ్ చేయనుంది.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
(A Govt. of India Undertaking)

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని నిబంధన 8 (6) నిబంధనతో చదివిన ప్రకారం స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకపు నోటీసు.**

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్** సెక్యూర్డ్ క్రెడిటర్ యొక్క అధీకృత అధికారి ద్వారా **సింబాలిక్ స్వాధీనం** చేసుకున్న సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తనఖా పెట్టబడిన/ఛార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని **30-05-2025న "ఎక్కడ ఎలా ఉందో అక్కడ అలా", "ఉన్నది ఉన్నట్లుగా"** మరియు **"ఏదయితో ఉందో అది"** విక్రయించడం జరుగుతుంది, **రూ.7,67,205.50 (29.08.2022 నాటికి రూపాయలు ఏడు లక్షల అరవై ఏడు వేల రెండు వందల ఐదు మరియు యాభై పైసలు మాత్రమే)** + వడ్డీ+ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, న్యూ టౌన్ కామారెడ్డి బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటర్‌కు **శ్రీ మెర్సీ సాజి W/o. సాజి సామ్యూల్ (రుణగ్రహీత)** మరియు **సాజి సాముల్ సియో S/o. సామ్యూల్ ఎల్ (సహ-రుణగ్రహీత)** నుండి చెల్లించాల్సిన ఏవైనా ఇతర ఛార్జీల రికవరీ కోసం ఇందుమూలంగా ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత (లు) మరియు హామీదారు (లు) కు నోటీసు ఇవ్వబడింది. రిజర్వ్ ధర **రూ. 10,89,400/-** మరియు ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ రూ. 1,08,940/-

**రుణగ్రహీత(లు): మెర్సీ సాజి W/o. సాజి సామ్యూల్** ఇం.నం. MIG 2/184, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కామారెడ్డి - 503111. **సహ-రుణగ్రహీత(లు): సాజి సామ్యూల్ సియో S/o. సామ్యూల్ ఎల్** ఇం.నం. MIG 2/184, హౌసింగ్ బోర్డ్ కాలనీ, కామారెడ్డి -503111.

**సెక్యూర్డ్ ఆస్తి వివరాలు:-** మొత్తం పూర్తయిన ఆస్తి మొత్తం (నివాస భాగం) తూర్పు వైపు RCC రూఫ్ ఫ్లాట్ నెం:SF-2 (తూర్పు భాగం) రెండవ అంతస్తులో "గురు రాఘవేంద్ర ఎన్‌క్లేవ్" ఓపెన్ ప్లాట్ నెం:48లో సర్వే నం: 201/బి, 201/2,201/5, 201/6, 201/9బి, 201/10ఎ, 201/11, 201/12ఎ, 201/12బి, 201/13,201/14, 201/15, 201/18, 205/1, 207/2, 207/3ఎ, 207/4బి, 207/7, 207/8ఎ, 207/8బి, 207/9, 208/7, 208/12, 208/13ఎ, 208/13బి, 208/13సి, 208/15ఎ, 208/17, 208/17ఎ, 208/23, 208/28, 208/29, 208/30, 208/ 32 & 208/33 GPLP నం:1/2005 మొత్తం ప్లింత్ ఏరియా 630 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, ఇందులో సాధారణ ప్రాంతాలు మరియు సాధారణ మెట్లతో సహా 33.33 చదరపు గజాల విభజించబడని 1/6' వాటాతో, కామారెడ్డి మండలం & జిల్లా, చిన్న మల్లారెడ్డి గ్రామంలోని గురు రాఘవేంద్ర కాలనీ, ఫేజ్ -11 వద్ద ఉన్న 200 చదరపు గజాల మొత్తం ప్లాట్ ఏరియా శ్రీ మెర్సీ సాజి W/o సాజికి చెందినది సరిహద్దు: తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: మెట్లు & ఫ్లాట్ నం SF 2, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై.

**సెక్యూర్డ్ క్రెడిటర్‌కు తెలిసినంతవరకు ఎన్‌కంబ్రెన్స్‌లు: తెలియదు**

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ అంటే www.unionbankofindia.co.in మరియు సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ అంటే https://baanknet.comలో అందించిన లింక్‌ను చూడండి.

**తేది: 12.05.2025**
**ప్రదేశం: న్యూ టౌన్ కామారెడ్డి**

**సం/- అధీకృత అధికారి,**
**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

**చట్టం 8(6)/చట్టం 9(1) చట్టం (అమలు) నియమాలు 2002 కింద చట్టబద్ధమైన 30/15 రోజుల అమ్మకపు నోటీసు**

దీనిని పైన పేర్కొన్న తేదీన E-వేలం అమ్మకాన్ని నిర్వహించడం గురించి పేర్కొన్న రుణం యొక్క రుణగ్రహీత/లు మరియు హామీదారునికి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాలు, 2002 యొక్క 8(6)/నియమం 9(1) నోటీసుగా కూడా పరిగణించవచ్చు.

## ప్రభుత్వాలు మారుతున్న చిన్న కొండూరు డబుల్ రోడ్డు నిర్మాణం శూన్యం

– దండ అరుణ్ కుమార్



చౌటుప్పల్(సాక్ష్యం): ప్రభుత్వాలు మారిన చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్న కొండూరు చౌరస్తా నుండి సంఘం వరకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడం వలన వాహనదారులు, ప్రజలు ప్రభుత్వాలు మారిన నిర్మాణ పనులు చేపట్టకపోవడంతో ప్రమాదాలకు గురవుతూ అనేక ఇబ్బందులు పడుతున్నారని, చౌటుప్పల్ మున్సిపాలిటీ సిపిఎం నాయకులు దండా అరుణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా వారు తెలియజేస్తూ.. చౌటుప్పల్ చిన్న కొండూరు రోడ్డు గత ప్రభుత్వంలో చౌటుప్పల్ నుండి సంఘం వరకు 18 కోట్ల రూపాయలతో మంజూరైన డబుల్ రోడ్డు పూర్తి చేయకుండా ఎక్కడి పనులు అక్కడ వదిలేయడం వలన వాహనదారులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలినాలలో మళ్లీ ఈ పనులకు మోక్షం కలిగి హడావుడిగా పనులను ప్రారంభించి మళ్లీ తవ్విన రోడ్డును తవ్వి కంకర వేసి వదిలేసినారు. దీనివలన నిత్యం ఈ రహదారి గుండా ప్రయాణించే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. పలుమార్లు ఇట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకపోయినా ఏలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ఎమ్మెల్యే స్పందించి తక్షణం చిన్న కొండూరురోడ్డు విస్తరణ పనులను పూర్తి చేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 20 న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి: డబ్బికార్ మల్లేష్

మిర్యాలగూడ, మే 12(సాక్ష్యం న్యూస్): కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ కోరారు ఆదివారం స్థానిక సిపిఎం కార్యాలయంలో కార్మిక కర్షక రైతు కూలీ, వ్యవసాయ కూలీల, కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా నాలుగు కొత్త




చట్టాలు తీసుకొస్తుందని దాని ద్వారా కార్మిక సంక్షేమం నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు కొత్త చట్టాలతో కనీసం కార్మిక సంఘాలు పెట్టుకునే పరిస్థితి ఉండదని కార్మిక సంక్షేమం హక్కులు కాలరాస్తాయని చెప్పారు. కొత్త చట్టాలు రద్దు అయ్యేంతవరకు కార్మికుల ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవి నాయక్ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి సీనియర్ నాయకులు నూకల జగదీష్ చంద్ర, పాదూరి శశిధర్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా నాయకులు రేమీడల పరుశురాములు, ఐద్వా జిల్లా నాయకురాలు గోవర్ధన, యూటీఎఫ్ నాయకులు బక్క శ్రీనివాస్ చారి, టప్రా జిల్లా నాయకులు వాడపల్లి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పిల్లుట్ల సైదులు, రామారావు, సైదులు, కుఎస్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ మండల అరుణశ్రీ జీవితం వృధాగా పోలేదు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 11 (సాక్ష్యం న్యూస్ ): అవయవ దానం,దేహదానం,అత్యున్నతమైన దానమణి, మానవత్వంతో అమర త్వం,మరణానంతర జీవం, మరణించి జీవించండనీ ,అవనిపై



అత్యున్నతమైన దానం అవయవదేహధానమణి,మానవ జన్మకు మహా అవకాశం, నేత్రదానంతో అంధుల లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షు,దేహదానంతో భావి వైద్యుల పరిశోధనలకు గ్రంథం గా ఉపయోగపడవచ్చు న ని కామ్రేడ్ మండల అరుణశ్రీ నిరూపించారాణి, చనిపోయిన తర్వాత దేహాన్ని కాల్చడం ద్వారా బూడిద పాలు చేయడం లేదా మట్టిలో పాతి పెట్టడం ద్వారా మట్టి పాలు చేయకుండా చిరంజీవులుగా మిగిలిపోవాలని తన త్యాగంతో మానుకోట ప్రజలకు పిలుపునిచ్చారనీ తెలంగాణ నేత్ర శరీర అవయవదాసుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ వార్డు గ్రహీత డాక్టర్ పరీక్షకు అన్నారు. ఆదివారం నాడు కీర్తిశేషులు కామ్రేడ్ అరుణశ్రీ దశదిన కర్మ సందర్భంగా ఏర్పాటు చేసిన సంతాప సభలో డాక్టర్ అశోక్ పాల్గొని ప్రభుత్వ మెడికల్ కళాశాల మరియు తెలంగాణ శరీర అవయవదాతలు సంఘం వారు అందజేసిన దేహదాన ప్రశంస పత్రాన్ని వారి భర్త మండల వెంకన్న, కూతుళ్లు డాక్టర్ ప్రత్యూష, సుశీల అల్లుళ్ళు డాక్టర్ నీతి ప్రసాద్ ,ప్రహ్లాదుల సమక్షంలో అందజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ భారత దేశంలో 12 లక్షల మంది అంధుల లో ఇంతవరకు ప్రపంచాన్ని చూడలేని చేదు నిజాన్ని గ్రహించి తన వంతు సహకారం అందించారు. జోహార్ మండల అరుణశ్రీ నీ త్యాగం మానుకోట ప్రజలకు దిశా, దశను నేర్పించింది. బాధా తృప్త హృదయంతో, మీ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతలు సంఘం పక్షాన తెలియజే స్తున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కన్వీనర్ పరకాల రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత మైస శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

## ఉత్సాహంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నల్లగొండ(సాక్ష్యం): 55 ఏళ్ల తర్వాత వారంతా ఒకచోట చేరారు. సుమారు 60 ఏళ్ల క్రితం తాము చదువుకున్న పాఠశాల జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఒరేయ్ నువ్వా ఎలా ఉండేవాడివి ఎలా అయిపోయావు. ఎంత మంది పిల్లలు అంటూ ఒకరికొకరు కుశల ప్రశ్నలతో గెట్ టుగెదర్ పార్టీ ఉత్సాహంగా సాగింది. నల్లగొండ మల్టీ పర్పస్ హై స్కూల్ 1970 బ్యాచ్ 12వ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమాజిగూడలోని ఓ హొటల్లో ఉల్లాసంగా సాగింది. చదువు పూర్తి చేసి 55 ఏళ్ల తర్వాత వారంతా ఒకచోట చేరారు. అరేయ్ ఒరేయ్ అంటూ ఒకరినొకరు పలకరించుకున్నారు. అప్పటి గురువులు బోధనలను గుర్తుచేసుకున్నారు. గురువును దైవం కంటే అధికంగా భావించి విద్యాబుద్ధులు నేర్చుకున్నామని మాజీ పోస్టల్ ఉద్యోగి వెంకన్న తెలిపారు.గురువే నిజమైన భగవంతుడు అని నమ్మి వారు చెప్పిన విషయాలను తూచా తప్పకుండా పాటించడం వల్లే ఈ స్థాయికి ఎదిగామని అన్నారు. ఇక్కడ చదివి హైదరాబాద్ నగరంలో స్థిరపడ్డ మంచుకొండ ప్రకాశం తన




తో చదువుకున్న విద్యార్థులందరినీ ఒకచోటకు చేర్చాలని ఆలోచన చేశారు. మిత్రులు వినోద్, వెంకన్నల సహాయంతో నాలుగు నెలల శ్రమించి గెట్ టు గెదర్ పార్టీ వివరాలు సేకరించగలిగారు. సుమారు 400 మంది విద్యార్థులు ఉండగా 81 మంది హాజరయ్యారు. ఇన్నాళ్లు క్షణం తీరిక లేకుండా ఉన్న మనమంతా ప్రతి ఏడాది ఇలాంటి వేడుకలు జరుపుకుంటామని నిర్ణయించారు. ఈ కార్యక్రమం మంచుకొండ ప్రకాశం గారి ఆధ్వర్యంలో నిర్వహించారు. మంచుకొండ ప్రకాశం ఇండస్ట్రీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ డెభై సంవత్సరాల వయస్సు పైన ఉన్నవారందరూ ఒక్కసారిగా వారి వయస్సు తగ్గిపోయినట్లుగా భావించారుఈ సందర్భంగా ప్రకాశం గారు మాట్లాడుతూ అందరిని ఇన్ని సంవత్సరాల తరువాత మిత్రులను కలుసుకోవడం సంతృప్తిని ఇచ్చిందని చెప్పారు.

## జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయి చర్చ జరగాలి

–రాష్ట్రాల వారిగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలి

–తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపు

–బెంగుళూర్ లో దక్షిణాది రాష్ట్రాల జర్నలిస్టు సంఘాల సమావేశం

బెంగుళూర్(సాక్ష్యం): వివిధ రాష్ట్రాలలో నెలకొన్న జర్నలిస్టుల సమస్యలపై జాతీయ స్థాయిలో చర్చ





జరగాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్), రాష్ట్ర అధ్యక్షుడు, ఐఎఫ్ డబ్ల్యూజే వర్కింగ్ కమిటీ సభ్యుడు మామిడి సోమయ్య అన్నారు.
రాష్ట్రాల వారీగా జర్నలిస్టు సంఘాలు ఏకం కావాలని, తద్వారా దేశవ్యాప్తంగా ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం బెంగుళూర్ లో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) దక్షిణ ప్రాంత కమిటీ ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్టు సంఘాల సమావేశంలో మామిడి సోమయ్య ప్రసంగించారు. జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వంతో సహా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, ఫలితంగా దాదాపు అన్ని రాష్ట్రాలలో 80 శాతం మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణతో సహా చాలా రాష్ట్రాలలో జర్నలిస్టులకు కనీస రక్షణ కరువైందని, జర్నలిస్టులకు రక్షణ, ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు, ఆరోగ్య భద్రత లేదని అన్నారు.
జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు వంటి చిన్న చిన్న సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని అన్నారు.
జర్నలిస్టుల సమస్యలపై దేశవ్యాప్తంగా వివిధ జర్నలిస్టు సంఘాల ఐక్య కూటమితో ఛలో ఢిల్లీ ఆందోళనకు సిద్ధం కావాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఐఎఫ్ డబ్ల్యూజే దక్షిణాది ప్రాంత కన్వీనర్ కె.శాంతకుమారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ రాష్ట్రాల వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ల ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బి.బసవపున్నయ్య, కేరళ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ నాయకులు విజయ్ కుమార్, కృష్ణన్, చెక్కుట్టి, భూపతి(తమిళ నాడు), ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ ఉపాధ్యక్షుడు ఉపేందర్ సింగ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలలో రేస్ ప్రభంజనం!

### రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన బాణాల వసంత వెంకటరెడ్డి

కోదాడ మే 11 (సాక్ష్యం): టీఎస్ ఎఫ్ సెట్ ఫలితాలను ఆదివారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇంజనీరింగ్ కోర్సుల మరియు ఫార్మసీ ప్రవేశాల కొరకు మే మొదటి వారంలో ఎంట్రన్స్ నిర్వహించారు. ఈ ఫలితాలలో కోదాడ పట్టణానికి చెందిన రేస్ ఐఐటి మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన తిప్పన రోహిత్ రెడ్డి1302,పోసాని వంశీ1881, పల్లా సూర్య ప్రకాష్ 2976, యలగొండ దీపిక 3125, కట్టమూరి కీర్తన 4410, బాణాల మహా శ్రీ కౌశిక్ 4871,కుసుమ వీక్షిత 4921, జనగం ఓజస్వి 5472, సయ్యద్ హుజాఫ 5956, కొండ చక్రధర్ గౌడ్ 6338, అక్కినేపల్లి గగన్ కుమార్ 6482, కుంటి గొర్ల మణికంఠ 6635, షేక్ అంజుమ్7731, బి.శివజ్యోతి7840, షేక్ సమీర్8656, బానోతు మధు ప్రసాద్ 8934, ఇ. సన్నీ 9688 ర్యాంకులు సాధించారు. మెడికల్ విభాగం నుండి సన్నపరెడ్డి సిరి 8245, మహమ్మద్ మొహిసిన్ 9745 ర్యాంకులు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ,



మరియు రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ ఫలితాలలో రేస్ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని భవిష్యత్తులో మెరుగైన ఫలితాలు సాధించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఇటీవల ఇంటర్మీడియట్ బోర్డ్ విడుదల చేసిన పరీక్ష ఫలితాలలో కూడా రేస్ కళాశాల నుండి రాష్ట్ర స్థాయి మొదట ర్యాంకు సాధించారని గుర్తు చేశారు. మెరుగైన విద్యను అందించేందుకే నిరంతరం కృషి చేస్తున్నామని , ఉత్తమ ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా కళాశాల ఎక్కడ రాజీ పడకుండా విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అలసట ఎరుగని వైద్య నిపుణులు " డాక్టర్ మన్నె రవీంద్ర "

**వైద్యులు సమాజానికి "డాక్టర్ మన్నె" రక్షణ కవచం : మొండెం లక్ష్మయ్య**

**"డాక్టర్ మన్నె"కు సన్మానం చేసిన ఆర్.ఎం.పి.ల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు "మొండెం"**

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం: వైద్యం ఒక ఉన్నతమైన వృత్తి..సమాజంలో వైద్యులకు దేవునితో సమాన హోదా ఇస్తారు. వైద్యులను మన సమాజంలో సూపర్ హీరోలు అని కూడా పిలుస్తారు,కరోనా మహమ్మారి లాంటి ఆరోగ్య సంక్షోభం సమయంలో వైద్యులు సమాజానికి రక్షణ కవచంగా నిలిచారు.ఇలాంటి కఠిన విపత్తు సమయాలలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఎనిమిది పదులు నిండిన వయస్సును కూడా లెక్కచేయకుండా తన ప్రజల ఆరోగ్య సంరక్షణే



లక్ష్యంగా భావించి కరోనా లాంటి విపత్తు సమయాలలో విశేష సేవలు అందించిన భారతదేశ ప్రముఖ వైద్యులలో " డాక్టర్ మన్నె రవీంద్ర " ప్రముఖులు.. దశాబ్దాల కాలంగా లక్షలాదిమంది రోగుల ప్రాణాలను కాపాడిన్నందుకు గాను వైద్యుల సేవలను ప్రశంసిస్తూ " వీసా హెల్త్ కేర్ ఎక్సలెన్స్ అవార్డు 2025 వ సంవత్సరపు గ్రహీత " డాక్టర్ మన్నె రవీంద్ర " కు దక్కడం పశ్చిమ ప్రాంత ప్రజలకు గర్వకారణం అంటూ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఆర్ఎంపీల అసోసియేషన్ మాజీ అధ్యక్షులు " మొండెం లక్ష్మయ్య " పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో భాగంగానే శనివారం నాడు " డాక్టర్ మన్నె రవీంద్ర " కు ఆయన పూలమాలలు వేసి శాలువతో ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో " డాక్టర్ మన్నె రవీంద్ర "ను ఉద్దేశించి " మొండెం లక్ష్మయ్య " మాట్లాడుతూ భారతదేశంలో ఆరోగ్య రంగాన్ని ప్రోత్సహించడంలో దృఢమైన దూరదృష్టి గల వైద్యులు " డాక్టర్ మన్నె రవీంద్ర "అంటూ ఆయన కొనియాడారు.వారి మార్గదర్శక ప్రయత్నాలు దేశవ్యాప్తంగా వైద్యం పరిధిని విస్తృతం చేశాయన్నారు.అయితే వీటన్నింటి నడుమ వైద్యుల పై తరుచూ జరుగుతున్న దాడులు,దురుసుగా ప్రవర్తించే ఘటనలను అరికట్టడంతోపాటు వారి వ్యక్తిగత జీవితాలకు చోటు కల్పించి వైద్యుల శారీరక,మానసిక ఆరోగ్యం పై సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమానికి ఆయన కుమారుడు హేమంత్ కూడా పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సాక్ష్యం (పాపన్నపేట మే 11): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కుర్తివాడ గ్రామంలో ఆదివారం జరిగింది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం...గ్రామానికి చెందిన కర్రోళ్ల శేఖర్ (62) స్థానిక హనుమాన్ ఆలయంలో పని చేస్తున్నాడు.ఆదివారం ఉదయం మందులు తెచ్చుకునేందుకు తన టీవీఎస్ ఎక్సెల్ పై పాపన్నపేటకు బయలు దేరాడు.గ్రామ గేటు వద్దకు రాగానే మిన్ పూర్ వైపు నుండి మెదక్ వైపు వెళ్లే బైక్ వేగంగా ఢీ కొట్టడంతో తీవ్రగాయాలయ్యాయి.దీంతో స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదైందని ఎస్సై పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 11 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని మహబూబాబాద్ సూర్యాపేట 365 జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ సమీపంలో మరిపెడ మండలం బాహోజీ గూడెం గ్రామపంచాయతీలోని భోజ్య తండా, వాగు ఒడ్డు తండా,వెక్కురం తండా యువకులు రాత్రి సమయంలో మరిపెడ బంగ్లాకు వెళ్తుండగా రెండు బైకులు ఢీకొని గుగులోత్ కార్తీక్ (22),భూక్యా సంతోష్ (19) అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదంలో గాయపడిన అజ్మీరా సుదీర్ (18) చికిత్స పొందుతూ మరొసటి రోజు మృతి చెందారు.. విషయం తెలుసుకున్న డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు.జరిగిన ప్రమాదంపై మృతుని కుటుంబ సభ్యులు పలు అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.అదే రోజు రాత్రి ఇటుక బట్టీలకు రేగాడి మట్టి తోలుతున్న వాహనాలు తగిలి ఉంటాయని అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు.సమగ్ర విచారణ జరిపించి న్యాయం చేయాలని మృతుని తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు ఎమ్మెల్యే ను కోరారు..ఈ పరామర్శ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెళ్లి రఘువీరారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి,బాహోజీ గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దిగిజర్ల జగదీష్,గుగులోత్ రాజు,సుధాకర్,లక్ష్మి నారాయణ,వీర భద్రం,బానురుషి,శ్రీను,డాక్టర్ వేంకన్నా,గండి వీరభద్రం,తొట్టి సత్యం,కాంగ్రెస్ కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.





## బాయ్స్ హైస్కూల్‌లో బాల విజ్ఞాన వేసవి శిబిరం





**కోదాడ మే 11 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలో రైజింగ్ తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, జన విజ్ఞాన వేదిక సారధ్యంలో జడ్పీ బాయ్స్ హై స్కూల్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న బాల విజ్ఞాన సమ్మేళన, వేసవి శిక్షణ శిబిరం ల ను ఆదివారం నాడు కోదాడ పట్టణ ప్రముఖ న్యాయవాది మేకల వెంకట్రావు సందర్శించి కార్యక్రమాలలో పాల్గొని మాట్లాడినారు. స్టేట్ రిసోర్స్ పర్సన్ సైన్సు ఉపాధ్యాయులు జాఫర్ వైశాల్యము, బరువు, పీడనంకు సంబంధించి పేపరు - వాటర్ బకెట్ ద్వారా చేసిన ప్రయోగం విద్యార్థులను బాగా ఆకట్టుకున్నది. కోదాడ మండల విద్యాధికారి ,గెజిటెడ్ హెచ్ఎం ఎండి. సలీం షరీఫ్, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ ,ఉపాధ్యాయులు ఎస్.కె. ఖజానీయా, బడుగుల సైదులు పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా మానవులంతా ఆరాధించాల్సిన దేవుడు ఒక్కడే



**కోదాడ మే 11 (సాక్ష్యం)** కుల మతాలకు అతీతంగా మానవులంతా ఆరాధించాల్సిన దేవుడు ఒక్కడేనని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం హుజూర్ నగర్ పట్టణంలోని గోవిందాపురంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఆధ్యాత్మిక సామ్రాజ్య చక్రవర్తి, శతాధిక గ్రంథకర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. త్రైత సిద్ధాంత గ్రంథాల్లో దేవుని జ్ఞానం శాస్త్రబద్ధంగా వివరించబడిందన్నారు. మతం మారాల్సిన అవసరం లేకుండానే దైవ గ్రంథాలు చదివి దేవుని జ్ఞానం తెలుసుకోవచ్చన్నారు. ప్రచారంలో వంగాల మహేష్, విజయ, ముత్తవరపు శైలజ, దైద శ్రీనివాస్, నర్సింహారావు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ సిపిఎం నాయకుడి జన్మదిన వేడుకలు



**చౌటుప్పల్ మే 11 (సాక్ష్యం)**చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ సిపిఎం కార్యదర్శి బండారు నరసింహ జన్మదిన వేడుకను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బండారు నరసింహ ను మాజీ చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ శాలువాతో ఘనంగా సన్మానించి, వారితో కేక్ కట్ చేపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపాలిటీలో బండారు నరసింహ సిపిఎం పార్టీ కి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. ఇలాంటి జన్మదిన వేడుకను కలకాలం ఆయురారోగ్యాలతో జరుపుకోవాలని సుఖ సంతోషాలతో వారు ఉండాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దండ అరుణ్ కుమార్, ఉష్కాగుల రమేష్ గౌడ్, గోపగోని లక్ష్మణ్ గౌడ్, ఉష్కాగుల శ్రీను, బొడ్డు అంజిరెడ్డి పాల్గొని వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** హైదరాబాద్ లోని పి.వి కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన మానకొండూరు మాజీ శాసనసభ్యుడు రసమయి బాలకిషన్ గారి కుమారుడి వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ గారు మరియు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** హైదరాబాద్ లోని బొమ్మక్ బాలయ్య కన్వెన్షన్ హాల్లో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ నాయకులు దూడలా సూర్యతేజ గౌడ్ గారి వివాహ వేడుకల్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా వారు నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** వివహమహోత్సవా వేడుకలో హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ సీనియర్ నాయకులు, యూవజన నాయకులు, మహిళ నాయకులు, గ్రామపార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు, తదితరులు, ఉన్నారు.

## అనురాగపు ప్రతి రూపం "అమ్మ"



**కోదాడ మే 11 (సాక్ష్యం)** అనురాగపు ప్రతి రూపం "అమ్మ" ఆనందాన్ని పంచి ఇచ్చేది "అమ్మ" ఇబ్బందుల్లో తలచుకునేది "అమ్మ" ఈ లోకానికి చేర్చినది "అమ్మ". ఓడిలోని పసికందుకు ఓదార్చే శృతి సంగీతం "అమ్మ" .అందుకే అందుకో "అమ్మ" నీకు అమృతాభిషేకం అంటూ తన మాతృమూర్తి సేకు వెంకట నాగ వరలక్ష్మి కి మాతృ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారి నుండి ఆశీస్సులు అందుకోవడం అదృష్టం గా భావిస్తున్నాను అని కోదాడ యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు అన్నారు.ఆదివారం మాతృ దినోత్సవ సందర్భంగా కోదాడలోని వారి స్వగృహంలో మాట్లాడుతూ తల్లిని మించిన దైవం లేదని ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులని ప్రేమించాలి, గౌరవించాలని మాతృమూర్తిని శాలువాతో సన్మానించి పండ్లు అందజేశారు.తల్లిదండ్రులు కలిగి ఉండటం గొప్ప అదృష్టమని అన్నారు.

## జేఈఈ టీఎస్ ఈఏపీ సెట్‌లో విద్యార్థి ప్రతిభ




**సాక్ష్యం న్యూస్ హైదరాబాద్** నల్లగొండ పట్టణానికి చెందిన మురారి శెట్టి రుత్విక్ మని సాయి జేఈఈ టీఎస్ ఈఏపీ సెట్ 2025 ఫలితాలలో 57వ ర్యాంకు సాధించాడు. హైదరాబాద్ నారాయణ కళాశాలలో విద్యను అభ్యసించాడు ఇతని తల్లితండ్రులు శ్రీనివాస్ రాధా కుమారి ఇద్దరు ప్రభుత్వ టీచర్స్ గా పని చేయుచున్నారు అత్యుత్తమ ర్యాంకు సాధించినందుకు కళాశాల యాజమాన్యం తల్లిదండ్రులు అభినందించారు.

## బిటిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ, ఎమ్మెల్యే



**కంటోన్మెంట్ మే 11 (సాక్ష్యం న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని బొల్లారం వార్డు 8 లోని రిసాల బజార్ వాటర్ ట్యాంక్ నుంచి కమ్యూనిటి హాల్ వరకు 35 లక్షల రూపాయలతో నిర్మించనున్న బి టి రోడ్డు కు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్ , మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్, బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద మల్లికార్జున్ ల తో కలిసి పాల్గొన్నారు. భూమి పూజ అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి రహదారుల నిర్మాణం ఎంతో అవసరమని, నియోజకవర్గంలో గత 10 ఏళ్లుగా అంతర్గత రహదారులు అభివృద్ధి పరచడంలో నిర్లక్ష్యం వహించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నానని, ప్రభుత్వం నుంచి కూడా అధికంగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలో రహదారులు, భూగర్భ డ్రైనేజీ ,తాగునీటి కల్పనకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నానని, ఎంపీ కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు కంటోన్మెంట్ నియోజకవర్గానికి కేటాయించేలా చూసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డా!!నరసింహన్ కన్నన్, వేణు గోపాల్ రెడ్డి, బల్వంత్ రెడ్డి, ఖదీర్వన్, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మదర్స్ డే





**కోదాడ మే 11 (సాక్ష్యం)** కోదాడ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో మదర్స్ డే ను ఘనంగా జరుపుకున్నారు తల్లి యొక్క విశిష్టతను తెలియజేశారు ప్రతి తల్లి పిల్లల క్షేమం కొరకు నిరంతరం ప్రార్థన చేస్తుందని పిల్లల పెంపుదల కొరకు ఖర్చవుతుందని ప్రతి తల్లి పిల్లల ఆరోగ్యం కొరకు తన ప్రాణాన్ని ధారపోస్తుందని అన్నారు మాతృమూర్తికి మించిన త్యాగమూర్తి ఎవరు ఈ ప్రపంచంలో లేరని తల్లిని ప్రశంసించారు మాజీ మున్సిపాలిటీ క్రిస్టియన్ కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి వట్టిపాక జానకి ఏసయ్య, రిటైర్డ్ ఇన్స్పెక్టర్ శ్యాం బాబు, సీత జగ్గు నాయక్ మేరమ్మ, లలితాంబ భారతమ్మ స్రవంతి, సువార్తమ్మ గురమ్మ మేరీనా రాణి, సలోమి పాల్గొన్నారు.

## సృష్టిలో తల్లి ప్రేమను మించినది ఏమీ లేదు

– ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలి బాధ్యతగా చూసుకోవాలి

– ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్



**మిర్యాలగూడ డివిజన్ మే 12 సాక్ష్యం న్యూస్** నల్గొండ జిల్లా దామరచర్ల మండలం దిలావర్పూర్ గ్రామ పరిధిలోని కేతావతు తండాలో మదర్స్ డే సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తన తల్లి హాషా విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సృష్టిలో తల్లి ప్రేమను మించింది ఏమీ ఉండదని ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. తల్లిదండ్రులు దైవంతో సమానమని అన్నారు. ముఖ్యంగా అమ్మ లేకపోతే జననం లేదు గమనం లేదు. ఈ లోకంలో ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లేనని కొనియాడారుపుట్టినప్పటినుంచి నడక నేర్పే వరకు ప్రతి అడుగులో అమ్మ పాలు పంచుకుంటుందని అన్నారు. ఈ ప్రపంచంలో తల్లి ప్రేమకు సమానమైనది మరొకటి లేదని స్పష్టం చేశారు. చిన్నప్పటినుంచి తమ పిల్లల కోసం ఎన్నో త్యాగాలు చేస్తారని గుర్తు చేశారు. తన తల్లిదండ్రులు కీఎశే. కేతావత్ వీర్యా నాయక్... హాషా కష్టపడడం వల్లనే నేను ఈ స్థాయిలో ఉన్నానని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శంకర్ నాయక్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండల కేంద్రంలో రెడ్డి గార్డెన్లో నూతన వదువరులను ఆశీర్వదించిన ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి



**జనగామ జిల్లా బ్యూరో సాక్ష్యం న్యూస్ :** పాలకుర్తి మండలంలోని బొమ్మెర గ్రామంలో జరుగుతున్న వివాహమహోత్సవ వేడుకల్లో పాల్గొని ఆదివారం రోజున నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి. నూతన వదువరులను ఆశీర్వదించిన పాలకుర్తి ఇంచార్జ్ శ్రీమతి ఝాన్సి రాజేందర్ రెడ్డి పాలకుర్తి మండలం కేంద్రంలో ని మాంగళ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివహమహోత్సవ వేడుకలో స్థానిక నాయకులతో కలిసి హాజరై నూతన వదువరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ఝాన్సి రెడ్డి. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్నా, మాజీ సర్పంచ్ యకంత రావు, ప్రధాన కార్యదర్శి భార్గవ్, నియోజకవర్గ యువజన అధ్యక్షులు రాజేష్ నాయక్, మండల యువజన అధ్యక్షులు హరీష్, మెడరపు సుధాకర్, రమేష్, భాస్కర్, పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహా స్వామి జయంతి ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**మల్కాజిగిరి మే 11 (సాక్ష్యం న్యూస్)** మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లో జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమాలతో పాటు స్వామివారి కల్యాణం జరిగింది. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానం స్థానిక కమిటీ సభ్యులు రమణారెడ్డి, మేకల రాము యాదవ్, జేఏసీ వెంకన్న, నర్సింగ్ రావు, కిట్టు, రామచెర్ల నర్సింగ్, మల్లేష్, రాజా, ఏపీ ప్రసాద్, సుధాకర్, రాజేష్ ఆలయ అర్చకులు రఘు కిరణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.



## మాతృదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**బొల్లారం మే 11 (సాక్ష్యం న్యూస్)** మచ్చ బొల్లారం డివిజన్ హనుమాన్ టేకిడి వద్ద మాతృ దినోత్సవ సందర్భంగా శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మాతృ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాతృమూర్తులకు శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేసి , చీరలు పంపిణీ చేసిన మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లి లేనిది మనం లేము అని మా తల్లి కోరిక మేరకు ఉచితంగా అరుంధతి హాస్పిటల్ ను నడుపుతున్నానని అందరికీ ఉచితంగా వైద్య సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శంకర శశాంక చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రజిని , డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ సౌమ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు డోలి రమేష్, పవన్ మల్లికార్జున్, కాలనీవాసులు బి.ఎస్ శ్రీనివాస్ రావు, స్వరూప రాణి, మధుసూదన్ బాలరాజు, సురేష్ ,శివ శంకర్, దేవేందర్, అరుణ్, స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే కనక రెడ్డి 6 వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన కుటుంబ సభ్యులు



**మల్కాజ్గిరి, అల్వాల్ మే 11 (సాక్ష్యం న్యూస్)** అల్వాల్ మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ చింతల కనకారెడ్డి 6 వ వర్ధంతి సందర్భంగా అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, కనకా రెడ్డి కుటుంబ సభ్యులు వారి నివాస గృహములో కనకా రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని కనుక రెడ్డి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘనంగా సాగుతున్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఉత్సవాలు





**ఖానాపురం మే11 ( సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో ఖానాపురం గౌడ సంఘం అద్వర్యంలో శ్రీ కంఠ మహేశ్వర స్వామి -సురమాంబ దేవి , శ్రీ రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ, పండుగ ఉత్సవాలు రెండవరోజు ఘనంగా కొనసాగాయి. గౌడ్స్ తెల్లని పంచె, తెల్లని బనియన్, తెల్ల కండువాలను ధరించి జల బిందెను ఎత్తుకుని, మహిళలు నూతన పసుపు పచ్చని చీరెలు ధరించి మంగళహారతులతో డప్పు వాయిద్యాల నడుమ ఆటపాటలతో తాటివనంలోని శ్రీ కంఠ మహేశ్వర స్వామి ఆలయంనకు చేరుకున్నారు. పూజారి నరేష్ అద్వర్యంలో గౌడ దంపతులచె ప్రత్యేక పూజలు నిర్వహించి కంఠ మహేశ్వర స్వామి -సురమాంబ దేవి , శ్రీ రేణుక ఎల్లమ్మ, వనం మైసమ్మ, నాగదేవత ఆలయంలో విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. మూడవరోజు సోమవారం గౌడ కుల ఆరాధ్యదైవం శ్రీ కంఠ మహేశ్వర స్వామికి బోనం రెండవ బోనం శ్రీ రేణుక ఎల్లమ్మకు సమర్పించనున్నారు. మత్త గొలుపుట, గావు పట్టుట, బలి వేయుట, పట్నం వేయుట. ఎల్లమ్మ వేషాదారణ మహఘట్టం కొనసాగనుందని గౌడ సంఘం కమిటి బాధ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో గౌడ సంఘం కమిటి అధ్యక్షులు గంగాపురం రమేష్ గౌడ్ ,కోశాధికారి బుడిగె మనోహార్ గౌడ్ , మేర్గురవిగౌడ్ ,వేముల సారయ్యగౌడ్ ,కత్తి శ్రీనుగౌడ్ ,పుల్లూరి ఎల్లగౌడ్ ,గుండ్లపెల్లి రాజ్ కుమార్ గౌడ్ ,బండిక్రిష్ణగౌడ్, మచ్చిక సదానందంగౌడ్ ,బుడిగె మల్లేష్ గౌడ్ , రావుల సాంబయ్యగౌడ్ ,మేర్గు రవీందర్ గౌడ్ ,మేర్గు రవీందర్ గౌడ్ ,మేర్గు గంగాధర్ గౌడ్ అలాగే కుటుంబ సమేతంగా గౌడ బాంధవులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోళ్ల రవాణా




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 11 (సాక్ష్యం న్యూస్)** గత వారం రోజుల నుండి ప్రత్యేక అధికారుల పర్యవేక్షణలో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ సూచనల మేరకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు క్లస్టర్ ఇన్చార్జులు పర్యవేక్షణలో ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు వెంట వెంటనే తరలిస్తూ ఎప్పటికప్పుడు రైతులు, కాంట్రాక్టర్స్, హమాలీలు, సంబంధితనీ సమన్వయ పరుస్తూ వేగంగా ధాన్యం రవాణా చేస్తున్నారు, అవసరం ఉన్నచోట లారీలను సిద్ధంగా ఉంచి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కాంటావేసి తరలించడం జరుగుతుందనీ, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తగినన్ని గన్ని సంచులు అందుబాటులో ఉన్నాయని, ప్రతి కొనుగోలు కేంద్రాన్ని నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది,జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ప్రభుత్వ సూచనల ప్రకారం ప్రతి ఒక్కరిని సమన్వయ పరుస్తూ కొనుగోలు చేస్తూ ధాన్యాన్ని తరలిస్తూ ఉన్నామని, వేసవి నేపథ్యంలో రైతులకు తల్లి సౌకర్యాలు కల్పించామని తెలిపారు, మరిపెడ క్లస్టర్ కు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, తొర్రూరు క్లస్టర్ కు డీఎస్ఓ ప్రేమ్ కుమార్, కేసముద్రం క్లస్టర్ కు మనోజ్, మహబూబాబాద్ క్లస్టర్ కు రమేష్, జిల్లాస్థాయి లో సహకార శాఖ అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు గణేష్, కృష్ణవేణి, డిఆర్డిఓ, ఐకెపి, పౌరసరఫరాల శాఖ సిబ్బంది నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటన చేస్తూ కొనుగోలను వేగవంతం చేస్తున్నారని ఆయన అన్నారు,నెల్లికుదురు మండలంలో రామన్నగూడెం, నైనాల, బ్రాహ్మణ కొత్తపల్లి, పెద్ద వంగర, తొర్రూరు , మండలలో ప్రత్యేకంగా లారీలను కేటాయించి ధాన్యాన్ని తరలించడం జరుగుతుందన్నారు. కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ధాన్యం రవాణా కేంద్రాల నిర్వహణ తదితర అంశాలపై సమన్వయ పరుస్తూ ఎలాంటి జాప్యం లేకుండా టెలిఫోన్ ద్వారా ఆదేశాలు ఇస్తూ పర్యవేక్షణ జరుగుతుందన్నారు,





# అన్నదాత స్వార్థంతో.. ప్రకృతి నాశనం..?

- ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి వస్తువు నకిలీ..
- ప్రజాస్వామ్యం అవినీతి కంపుతో నిండిపోయింది...
- అడవులు,చెరువుల పై గిరిజనులు కబ్జాలు..ఆపై పెత్తందారులకు కౌలుకు..?
- గ్రామ స్థాయి నుండి చెరువులను కాపాడుకోలేక పోతే నీటి నిల్వ సాధ్యమేనా..?
- ఇరిగేషన్, అటవీ శాఖ అధికారులకు నెలవారి జీతాలు ఇవ్వడం అనవసరం..?
- ప్రకృతి వ్యవసాయం ప్రాజెక్టు సిబ్బంది అవగాహన సదస్సుల ఫలితమేది..?
- షెడ్యూల్ కులాల అవగాహన రాహిత్యంతో.. వాతావరణానికి పెనుముప్పు..?
- ప్రజాస్వామ్యంలో నెలకొన్న ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణే ..పర్యావరణ కాలుష్యం








**ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** ప్రపంచానికిపట్టెన్నం పంచి ఇచ్చేపట్లెతు...ఇది ఒకప్పుడు మాట...ప్రస్తుతం ప్రపంచానికి అనారోగ్యాన్ని పంచి ఇచ్చే రైతుగా మారిపోవడం పట్ల గల కారణాలేమిటి..? అనే అంశాన్ని ఆత్మ పరిశీలనతో క్షుణ్ణంగా అధ్యయనం చేస్తే.. రైతు మార్పుకు కారణాలేంటో తెలిసి వస్తుంది.. ...తమది రైతు ప్రభుత్వం..వారికే పెద్ద పీట..అని చెప్పుకునే పాలకులు..చేతల్లో మాత్రం వాళ్లను హీనంగా చూస్తున్నారు..పంట రుణాలు తీసుకోవడంలోనే కాదు..వాటిని తిరిగి చెల్లించే సమయంలోనూ వారికి ఇబ్బందులు తప్పడం లేదు. వృద్ధులు,మహిళలు అనే తేడా లేకుండా బ్యాంకుల ముందు ఉదయం తొమ్మిది గంటల నుంచే పడిగాపులు కాస్తున్నారు.కనీసం వాళ్లు కూర్చోడానికి కూడా సౌకర్యం లేక..ఎండలోనే క్యూలో నిలబడుతున్నారు పలు బ్యాంకర్లు..ఇదే ప్రధాన కారణం......కొనుగోలు కేంద్రాల్లో రైతులు నిలువ చేసిన ధాన్యాన్ని తరుగు లేకుండా వెంటనే కొనుగోలు చేసి తరలించడం జరగట్లేదు ఇందుకు గల కారణం ప్రభుత్వమే చీకటి కోణంలో " దళారి వ్యవస్థను " పెంచి పోషిస్తుడటమే గల రెండవ కారణం....దళారులు లేరు..దందా అంతకంటే లేదు.. మార్కెట్ మాయాజాలం లేనేలేదు..ఇక తూకాల్లో తేడాలు లేవు..ఉన్నదల్లా ఒకటే ధర..అదీ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర..అధికారులు సూచించిన మేరకు రైతులు తాము పండించిన కందులను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి అమ్ముకుంటే చాలు.పంట అమ్మిన 48 గంటల్లో డబ్బు బ్యాంక్ ఖాతాల్లో పడిపోతుంది అంటూ డప్పు కొట్టుకోవడమే ప్రభుత్వాలు పనిగా పెట్టుకోవడం దారుణమైన విషయంగా భావించాల్సి ఉండటామే ఇందుకు గల మూడో కారణం...! ...పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగు మందుల వాడకం తీరు ఏటా భారీగా పెరుగుతోంది. మొక్క మొలిచింది మొదలు,పూత పూసి కాయ కాసే కడవరకూ అంతా ఎరువులమయమవుతోంది..! రైతులు ప్రతి సీజన్లో విత్తనాల కంటే ముందుగా ఎరువులే కొనుగోలు చేసి నిల్వ చేయటం చూస్తుంటే ఎంతలా వినియోగం ఉందో చెప్పకనే చెప్పవచ్చు. అటు రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కోరుతున్నా,కర్షకులు మాత్రం వాటి వాడకానికే మొగ్గు చూపుతుండమే ఇందుకు గల నాలుగో ప్రధాన కారణం.. ...రైతుల పరిస్థితి ముందు నుయ్యి వెనుక గొయ్యిలా తయారైంది.ఆరుగాలం శ్రమించి వరినాట్లు వేసిన రైతన్నలకు ఈసారి నిరాశే మిగులుతోంది.కాలువల్లో చుక్కనీరు లేక పంటలన్నీ ఎండిపోతుండటం ఇందుకు గల ఐదో కారణం...

....నేల పై భాగంలో ఉన్న సారవంతమైన మట్టి పొర పంట పెరుగుదలకు చాలా ముఖ్య%శ%. ఎందుచేతనంటే మొక్కల వ్రేళ్ళు చాలా వరకు ఈ పై పొలంలోనే ఉంటాయి.కాబట్టి నేల పై భాగంలో మట్టి పొర కొట్టుకొని పోయినపుడు క్రింద వున్న నేల తక్కువ సారవంతంగా ఉండటం చేత ఈ నేలలో పంటలు బాగుగా పండుటకు అవకాశం చాలా తగ్గుముఖం పడటమే ఇందుకు గల ఆరో కారణం......చాలా గ్రామాల్లో అడ్డదిడ్డంగా తవ్వకాలు సాగుతున్నాయి.చివరకు చెరువుల్లో మట్టిని కూడా వదల్లేదు.చెరువు లోతు చేయడం కోసం రైతుల నుంచి సంతకాలు తీసుకుని..కొంతమంది వ్యక్తులు ఇష్టారాజ్యంగా తవ్వి మట్టిని తీసుకుని వెళ్తున్నారు. ఎక్కడ చూసినా చెరువులలో భారీ గుంతలు కనిపిస్తున్నాయి.చెరువులలో అక్రమ తవ్వకాల వల్ల నీరు చెరువులకు చేరడం లేదని,తమ పొలాలకు ఇబ్బందిగా ఉందని రైతులు జీవితకాలం ఆరోపిస్తారే తప్ప..? ఆలోచించి..ఒక్క అడుగు ముందుకేసి.. అక్రమ తవ్వకాల పై ఆపలేకపోవడమే గల ప్రధాన కారణం.జిరాయితీ,సొంత భూముల్లో మట్టి తవ్వాలంటే ముందుగా భూగర్భగనుల శాఖ నుంచి అనుమతి తీసుకోవాలి.అనుమతి తీసుకున్నా రెండు నుంచి మూడు అడుగులు మాత్రమే లోతు తవ్వాల్సి ఉంది. కానీ అక్రమార్కులు ఇవేవీ పట్టించుకోవడం లేదు. ఇంతజరుగుతున్నా స్థానిక అధికారులు కూడా చోద్యం చూస్తున్నారు.ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు ఉండడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నప్పటికీ ప్రకృతి చెరువులను కాపాడాల్సిన ఇరిగేషన్ శాఖ అధికారులు..లంచాల మత్తుతో..పీకలదాక కోరకపోయి..కనీసం కన్నెత్తి కూడా చూడలేని గ్రుడ్డితనంతో కపట నాటకం ప్రదర్శిస్తున్నటం పట్ల ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు గల ఏడవ కారణం...ఇప్పటికైనా ప్రతి అన్నదాత ఒక్క క్షణం ఆలోచించి..ప్రస్తుత అన్నదాత పరిస్థితి ఇలా ఉంటే.. రానున్న తరంలో అన్నదాత అనే పదం వినపడుతుందని నమ్మకం ఇటువంటి అసమర్ధ ప్రభుత్వాల పరిపాలన కొనసాగినంత కాలం అన్నదాత అనే పదానికి అడుగడుగునా ఆటంకాలు.. ఆత్మహత్యలే..మిగులుతాయి అంటూ రాజకీయ సామాజిక మేధావులు వాపోతున్నారు..

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు.. కాంగ్రెస్ పార్టీకే ఉపాధి అడ్డాలు..

### - మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు - ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్



**ఖానాపురం మే11 (సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలంలో వరి ధాన్యం కొనుగోలు సెంటర్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోల పట్టి రైతుల పొట్ట కొడుతున్నారని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు , ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. ఖానాపురం మండలంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వ హయాంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అర్హత గల సొసైటీ ద్వారా మరియు ఎఫ్ పి ఓ, పరపతి సంఘాలకు ద్వారా వరి ధాన్యం కొనుగోలు సెంటర్లను కేటాయించడం జరిగేవన్నారు. కానీ నేడు అధికార పార్టీ నాయకులు కార్యకర్తలు వారంలో సంఘం పేరు పెట్టి స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సిఫారసు లెటర్ తో జిల్లా స్థాయి అధికారులపై ఒత్తిడి తెచ్చి, కొనుగోలు సెంటర్ల పేరుతో మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. అందుకు నిదర్శనం ఇటివల జరిగిన ఐదుగురు బాలు తండా రైతుల వరి ధాన్యం ను ,సెంటర్ ఇన్చార్జీలు నాలుగు కిలోలు అదనంగా తూకం వేసేటట్టుగా బలవంతం పెట్టి సంఘం లెటర్ హెడ్ పై 44 కిలోలకు బలవంతంగా రైతుల ద్వారా సంతకాలు పెట్టించుకున్నారని విమర్శించారు. ఈ విషయంపై తండాలోని స్థానిక రైతులు న్యాయం జరగక మమ్మల్ని సంప్రదించడం కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసాలకు నిదర్శనమని చెప్పారు. సహకార సంఘాలు, ఎఫ్ పి ఓ ల లో ఉన్నటువంటి కార్యవర్గాన్ని బెదిరించి సంఘాన్ని కాంగ్రెస్ పార్టీ అనుకూల వర్గాన్ని కార్యవర్గంగా పెట్టుకొని కొనుగోలు సెంటర్ సాంక్షన్ చేసుకొని రైతులను తరుగు పేరా దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యాపారం చేసే బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, మండల పార్టీ అధ్యక్షుడికి కొనుగోలు సెంటర్, యూత్ నాయకుడికి కొనుగోలు సెంటర్, గ్రామ పార్టీ అధ్యక్షులకు కొనుగోలు సెంటర్ మంజూరు చేసి రైతుల కడుపు కొట్టి కార్యకర్తలకు జేబు నింపుతున్న స్థానిక ఎమ్మెల్యే. అర్హత గల సహకార సంఘాలకు, మ్యాక్స్ కి, ఎఫ్ పి ఓ సాంక్షన్ చేయకుండా అధికార పార్టీ నాయకులకు కట్టబెట్టి దోచుకోమని గ్రామాలపై వదిలేయడం ఎమ్మెల్యే కు రైతుల గోస తగులుతుందన్నారు. రైతుల పండించిన వరి ధాన్యాన్ని త్వరగా కొనుగోలును వేగవంతం చేసేటట్టు స్థానిక అధికారులు రైతులకు సహకరించాలన్నారు . ఇట్టి కొనుగోలు సెంటర్ల పై జిల్లా యంత్రాంగం స్పందించి అర్హత లేని సంఘాలను వెంటనే రద్దు చేస్తూ అర్హత గల సంఘాలకు కొనుగోలు కేంద్రాలను కేటాయించాలని కోరారు. ఈసమావేశంలో ఎస్కే మౌలానా, పరుచూరి నరేంద్ర, రెడ్డి నాగార్జున రెడ్డి, ఆబోతు అశోక్, బుస అశోక్, బంధారపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మన దేశం పై ట్రంప్ పెత్తనమ్మేంది మోదీజీ..?

### - తక్షణమే ప్రతిపక్షాలతో ప్రత్యేక పార్లమెంట్ సమావేశం ఏర్పాటుచేయాలి..?
### - ఆపరేషన్ సిందూర్, సీస్ ఫైర్ పై దేశ ప్రజలకు క్లారిటీ ఇవ్వాల్సిందే మోదీ..?



**ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్ : సాక్ష్యం** దేశ భద్రత,ప్రజల విశ్వాసానికి సంబంధించిన సున్నితమైన ఘటనలపై పార్లమెంటు సాక్షిగా చర్చ జరపాల్సిన అవసరం ఉంది.పహల్గాం ఉగ్రవాద దాడి,ఆపరేషన్ సింధూర్ మరియు తాత్కాలికంగా ప్రకటించబడిన కాల్పుల విరమణ పై ప్రధానమంత్రి వెంటనే ప్రత్యేక పార్లమెంటు సమావేశాన్ని ఆహ్వానించాలి.ఈ ఘటనల పై అమెరికా మధ్యవర్తిత్వం చేసింది అనే సమాచారం ప్రజల్లో ఆందోళనకు గురిచేస్తోంది.భారత ప్రభుత్వం కంటే ముందుగా అమెరికా సీజ్ ఫైర్ ప్రకటన ఎలా చేసింది..?భారత ప్రభుత్వ అంగీకారంతోనే అమెరికా ఈ ప్రకటన చేసిందా..? కాల్పుల విరమణకు ఏయే షరతులు విధించబడ్డాయి..? వీటి పై దేశ ప్రజలకు స్పష్టత అవసరం ఉంది.లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ,రాజ్య సభ ప్రతిపక్ష నేత మల్లిఖార్జున ఖర్గే,ప్రధానమంత్రికి లేఖలు రాసి పార్లమెంటు సమావేశం జరపాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి జవాబుదారీతనం ఉంది.ఈ పరిస్థితుల్లో పార్లమెంటు వేదిక పై సమగ్ర చర్చ తప్పనిసరిగ్గా నిర్వహించాల్సిందే అంటూ ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్ఎన్ పాడులో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సంతనూతలపాడు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ విజేష్ రాజ్ పాలపర్తి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య బలోపేతానికి,జవాబుదారీ పాలనకు, దేశ భద్రతకు సంబంధించిన కీలక నిర్ణయాల పై పార్లమెంటు చర్చ అత్యంత అవసరం.అలాగే కాశ్మీర్ సమస్య 1000 సంవత్సరాల సమస్యగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత ప్రభుత్వం వెంటనే ఖండించాలి.కాశ్మీర్ సమస్య భారత దేశం మరియు పాకిస్థాన్ కు మధ్య ఉన్న దౌత్య సమస్య,ఈ సమస్య పరిష్కారంలో మూడవ దేశ జోక్యం మన దేశం సార్వభౌమాధికారాన్ని కించపరచడమే అవుతుందన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల అధ్యక్షులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ట్రై సిరీస్ భారత్ కైవసం

2025 మహిళల ట్రై సిరీస్‌ను భారత్ కైవసం చేసుకుంది. ఆదివారం శ్రీలంకతో జరిగిన ఫైనల్‌లో టీమ్ఇండియా 97 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా ప్రత్యర్థికి 343 పరుగుల టార్గెట్ నిర్దేశించింది. భారీ ఛేదనలో శ్రీలంక కాస్త పోరాడినప్పటికీ ఓటమి తప్పలేదు. లంక కేవలం 245 పరుగులకే పరిమితమైంది. కెప్టెన్ చమరీ (51 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించింది. భారత్ బౌలర్లలో అమన్ జోత్ 3, స్నేహ్ రానా 2, శ్రీ చరణి 1 వికెట్ దక్కించుకున్నారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన టీమ్ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 342 పరుగులు చేసింది. ఓపెనర్ స్మృతి మంధాన (116 పరుగులుబీ 15%ఇ4, 2ఇ%6 సిక్సులు) సూపర్ సెంచరీతో అదరగొట్టింది. హర్లీన్ డియోల్ (47 పరుగులు), హర్మన్‌ప్రీత్ కౌర్ (41 పరుగులు), జెమీమా రోడ్రిగ్స్ (44 పరుగులు), ప్రతీకా రావల్ (30 పరుగులు) రాణించారు. శ్రీలంక బౌలర్లలో దేవ్మీ విహంగా, సుగందికా కుమారి, మదార తలో 2, ఇనోకా రణవీర ఒక వికెట్ పడగొట్టారు. కాగా, ఈ మ్యాచ్‌లో స్మృతి మంధన్నా అరుదైన ఘనత సాధించింది. మహిళల వన్డేల్లో అత్యధిక సిక్సలు బాదిన ఇండియన్ ప్లేయర్‌గా రికార్డ్ సృష్టించింది. ఈ మ్యాచ్‌లో మంధన్నా 2 సిక్సలు బాదింది. ఈ క్రమంలోనే హర్మన్‌ప్రీత్ (53 సిక్సలు)ను అధిగమించింది. ప్రస్తుతం స్మృతి 54 సిక్సలతో టాప్‌లో ఉంది. ఓవరాల్‌గా వెస్టిండీస్ ప్లేయర్ డాటిన్ (91 సిక్సలు) అగ్రస్థానంలో కొనసాగుతోంది.స్మృతికి వన్డేల్లో ఇది 11వ సెంచరీ. మహిళల వన్డేల్లో అత్యధిక సెంచరీలు బాదిన లిస్ట్‌లో మూడో స్థానంలో కొనసాగుతోంది. ఆమె కంటే ముందు ఆస్ట్రేలియా ప్లేయర్ మెగ్ లానింగ్ (15 సెంచరీలు), న్యూజిలాండ్ బ్యాటర్ సుజీ బీట్స్ (13 సెంచరీలు) మాత్రమే ఉన్నారు. 2013లో అరంగేట్రం చేసిన స్మృతి ఇప్పటిదాకా 102 వన్డేల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించింది. 46.59 సగటుతో 4473 పరుగులు చేసింది. ఇందులో 11 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

# కోహ్లిపై ఒత్తిడి తెస్తున్న బీసీసీఐ..

టెస్టు క్రికెట్ నుంచి విరమించుకోవాలనే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఆలోచనను మార్చేందుకు బీసీసీఐ శతవిధాల ప్రయత్నిస్తోందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ విషయమై అతనితో మాట్లాడగా, ససేమిరా అన్నట్లుగా సమాచారం. ఇప్పటికే రెండు వారాల కిందట తన ఆలోచనను సెలెక్టర్లతో పంచుకోగా, వారు షాకయ్యారని తెలుస్తోంది. సీనియర్ బ్యాటర్, తాజా కెప్టెన్ రోహిత్ సడెన్ గా తప్పుకోగా, ఇప్పుడు కోహ్లీ కూడా లేకపోతే, టీమిండియాకు ఇబ్బంది అవతుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంలో జోక్యం చేసుకునేందుకు బీసీసీఐ చాలా పలుకుబడి గల ఒక మాజీ క్రికెటర్ ను రంగంలోకి దించాలని బోర్డు భావిస్తోందని తెలుస్తోంది. గత రెండు ఐసీసీ టెస్టు చాంపియన్ షిప్ లో రెండుసార్లు ఫైనల్ కు చేరిన భారత్.. రెండుసార్లు రన్నరప్ గానే నిలిచింది. అలాగే ఈసారి ఎడిషన్ లో మూడో స్థానంలో నిలిచి త్రుటిలో ఫైనల్ చాన్స్ మిస్సయ్యింది.

ఈ సారి తప్పకుండా ఫైనల్ చేరాలనే కల నెరవేరాలంటే ఇంగ్లాండ్ పర్యటనలో రాణించడం తప్పనిసరి. రెండునెలలపాటు సాగే ఈ టూర్ లో ఐదు టెస్టులను టీమిండియా ఆడుతుంది. డబ్ల్యూటీసీ తుది పోరుకు చేరుకోవాలంటే ఈ సిరీస్ లో శుభారంభం చేయడం తప్పనిసరి. ఇప్పటికే హిట్ మ్యాన్ దూరమైన వేళ కోహ్లీ కూడా తప్పుకుంటే అనుభవం లేని టీమిండియా.. ఇంగ్లాండ్ లో తేలిపోతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకే ఈ టూర్ కోసం కొనసాగాలని కోహ్లీపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం. ఇక గతేడాది నుంచి జట్టులో స్థానంపై పలుసార్లు కోహ్లీ ప్రశ్నలు ఎదురయ్యాయి. గతేడాది ద్వితీయార్థం టీమిండియా కోల్పోయి, పదేళ్ల తర్వాత బోర్డర్–గావస్కర్ ట్రోఫీని కంగారూలకు అప్పగించింది. ఆ సిరీస్ లో కోహ్లీ, రోహిత్ ల ఆటతీరుపై పలు విమర్శలు వచ్చాయి. ఐదో టెస్టులో




టెస్టు క్రికెట్ కు పీడకలగా మారిందనడలో ఎలాంటి సందేహం లేదు. బంగ్లాదేశ్ పై సొంతగడ్డపై రెండు టెస్టుల సిరీస్ ను కష్టంతో గెలుచుకున్న భారత్.. న్యూజిలాండ్ చేతిలో ఏకంగా సిరీస్ ను వైట్ వాష్ తో కోల్పోయింది. దశాబ్దాలుగా ఒక్క టెస్టు నెగ్గని కివీస్ కు ఏకంగా టెస్టు సిరీస్ ను అప్పగించింది. ఆ తర్వాత ఆస్ట్రేలియా పర్యటనలో 1–3తో సిరీస్ ఏకంగా రోహిత్ ను పక్కన పెట్టారు. ఈక్రమంలో రోహిత్ తాజాగా రిటైర్ కాగా, కోహ్లీ ఆ దిశగా సాగుతున్నాడు. ఈనెల చివరివారంలో టెస్టు జట్టును ప్రకటించే నేపథ్యంలో ఈ విషయంపై స్పష్టత రానుంది. కీలకమైన ఇంగ్లాండ్ టూర్ కు కోహ్లీ ఉండాలని, ఈ సిరీస్ లో సత్తా చాటి ఘనంగా కెరీర్ ను ముగించాలని పలువురు ఆశిస్తున్నారు.

# డ్రగ్ రాకెట్ లో చిక్కుకున్న మెక్ గిల్

ఆస్ట్రేలియా దిగ్గజ స్పిన్నర్ స్టువర్ట్ మెక్ గిల్ డ్రగ్ కేసులో ఇరుక్కున్నాడు. డ్రగ్ స్మగ్లింగ్ ఆరోపణలతో అతనికి తాజాగా కోర్టు శిక్ష విధించింది. అయితే అతనికి జైలుకు బదులుగా 22 నెలల ఇంటెన్సివ్ కరెక్షన్స్ తో పాటు 495 గంటల సామాజిక సేవ చేయాలని ఆదేశించింది. గత రెండునెలల కిందటే ఈ 54 ఏళ్ల స్పిన్నర్ నేరం చేశాడని తేలింది. అయితే అప్పుడు తీర్పును వాయిదా వేసిన కోర్టు.. తాజాగా శిక్షను ఖరారు చేసింది. మెక్ గిల్ పై డ్రగ్ సప్లై ఆరోపణలు ఉన్నాయి. గత కొంతకాలంగా అతనిపై ఈ కేసు నడుస్తోంది. తాజాగా తీర్పు రావడంతో మెక్ గిల్ కు శిక్ష ఖారారైంది. నిజానికి 2021 ఏప్రిల్లోనే కేజీ కొకెయిన్ ను సరఫరా చేయడానికి మెక్ గిల్ ఒప్పందం చేసుకున్నాడు. అయితే అప్పుడు జరిపిన దాడుల్లో తను ఒక పార్టీకి ఈ డ్రగ్ ను సరఫరా చేయడానికి ఒప్పుకున్నానని తెలిపాడు. అలాగే తనకు ఎవరైతే డ్రగ్ సరఫరా చేస్తాడో తన బావమరిది మారినో సోటిరోపోలస్ కు పరిచయం చేశాడు. ఈ తతంగానికి సిడ్నీ ఉత్తర తీరంలోని తన రెస్టారెంట్ ను వేదికగా చేసుకున్నాడు. దాడుల్లో పట్టుబడిన మెక్ గిల్.. అన్యాయంగా తనను ఈ కేసులో ఇరికిస్తున్నారని వాఖ్యానించాడు. ఆ తర్వాత విచారణ అనంతరం తను చేసిన నేరాన్ని అంగీకరించాడు. తన రెస్టారెంట్లో జరిగిన ఈ డీల్.. మెక్ గిల్ కు తెలియకుండా జరగదని, అధికారులు తగిన సాక్ష్యాలు చూపించడంతో మెక్ గిల్ దారికి వచ్చాడు. మరోవైపు గతేడాది మెక్ గిల్ కిడ్నాపు కు గురైనట్లు కూడా కథనాలు వచ్చాయి. అయితే డ్రగ్ డీల్ లోనే ఇద్దరు అన్నదమ్ములు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు తేలింది. ఒకప్పటి తన సహచరుడు మెక్ గిల్.. ఇలా డ్రగ్ కేసులో చిక్కుకోవడంతో అతనికి బాసటగా మాజీ కెప్టెన్ స్టీవ్ వా నిలిచాడు. అతనికి బాసటగా ఒక లెటర్ ను కూడా రాశాడు. భవిష్యత్తులో తను ఎలాంటి నేరానికి పాల్పడటంటూ, కష్టపడి పని చేస్తాడని వివరించాడంతో కోర్ట్ కన్విన్స్ అయి శిక్ష తీవ్రతను తగ్గించింది. శుక్రవారం స్థానిక డౌనింగ్ సెంటర్ డిస్ట్రిక్ట్ కోర్టు ఈ శిక్షను ఖరారు చేసింది. ప్రధానంగా లెగ్ స్పిన్నర్ అయిన మెక్ గిల్.. దిగ్గజ స్పిన్నర్ షేన్ వార్న్ నీడన ఉండిపోయాడు. వీరిద్దరూ ఒకే సమయంలో కెరీర్ మొదలు పెట్టడంతో వార్న్.. లేని సమయాల్లో మాత్రమే గిల్ కు అవకాశం దక్కింది. ఈ క్రమంలో 44 టెస్టులు, 3 వన్డేలు ఆడిన మెక్ గిల్ ఓవరాల్ గా 214 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన 8/108 కావడం విశేషం. 1998 నుంచి 2008 వరకు దాదాపు 11 సంవత్సరాలు ఆసీస్ తరపున మెక్ గిల్ ప్రాతినిధ్యం వహించాడు.




# సెంచరీతో రెచ్చిపోయిన స్మృతి మంధాన

ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో భారత మహిళా క్రికెట్ స్టార్ బ్యాటర్ స్మృతి మంధాన సెంచరీ సాధించింది. స్మృతి మంధాన 92 బంతుల్లో ఈ సెంచరీని పూర్తి చేసింది. ఆ సమయంలో స్మృతి బ్యాట్ నుంచి 12 ఫోర్లు, 2 సిక్సర్లు వచ్చాయి. ఇది స్మృతి మంధానకు వన్డే కెరీర్‌లో 11వ సెంచరీ కావడం గమనార్హం. స్మృతి మంధాన 101 బంతుల్లో 116 పరుగులు చేసి ఔట్ అయింది. అనంతరం డుమీ విహంగ బౌలింగ్‌లో హర్షిత మాధవికి క్యాచ్ ఇచ్చి ఔట్ అయింది.భారత్, శ్రీలంక, దక్షిణాఫ్రికా దేశాల మధ్య ముక్కోణపు సిరీస్ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇందులో మూడు జట్లు నాలుగేసి మ్యాచ్‌లు ఆడిన అనంతరం భారత్, శ్రీలంక జట్లు ఫైనల్ చేరుకున్నాయి. ఈ ఫైనల్ మ్యాచ్ నేడు కొలంబో వేదికగా జరుగుతోంది. భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేయాలని నిర్ణయించుకుంది. ప్రతీకా రావల్, స్మృతి మంధానలు ఓపెనర్లుగా భారత్ కు గొప్ప ఆరంభాన్నిఅందించారు. వీరిద్దరు తొలి వికెట్‌కు 70 పరుగులు జోడించారు. ఇనోకా రణవీర ఈ పార్టనర్ షిప్‌ను విడగొట్టింది. 15వ ఓవర్లో ప్రతీకా రావల్‌ను పెవిలియన్ కు పంపించింది. ప్రతీకా రావల్ 49 బంతుల్లో 2 ఫోర్లతో 30 పరుగులు చేసింది.మొదటి వికెట్ పడిపోయిన తర్వాత స్మృతి మంధాన, హర్లీన్ డియోల్ కలిసి రెండో వికెట్‌కు 120 పరుగులు జోడించింది. ఈ సమయంలో స్మృతి మంధాన తన అర్ధసెంచరీని పూర్తి చేసింది. తర్వాత తన సెంచరీని పూర్తి చేసింది. 31వ ఓవర్ మొదటి మూడు బంతుల్లో 3 ఫోర్లు కొట్టడం ద్వారా స్మృతి మంధాన ఈ సెంచరీని పూర్తి చేసింది. ఆ ఓవర్లో స్మృతి వరుసగా 4 ఫోర్లు కొట్టింది. డుమీ విహంగా బౌలింగ్‌లో హర్షిత మాధవికి క్యాచ్ ఇచ్చి స్మృతి మంధాన పెవిలియన్ చేరింది

# ఐపీఎల్ పునః ప్రారంభానికి బీసీసీఐ కసరత్తు

క్రికెట్ లవర్స్‌కు గుడ్‌న్యూస్. ఐపీఎల్ టోర్నమెంట్ రీస్టార్ట్ కానుంది! తాజాగా భారత్– పాకిస్థాన్ సీజ్‌ఫైర్ అగ్రిమెంట్‌తో సరిహద్దుల వద్ద టెన్షన్ తగ్గింది. ఈ నేపథ్యంలో టోర్నీని పునః ప్రారంభించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రయత్నాలు కూడా మొదలుపెట్టింది. రీ షెడ్యూల్ రూపొందించే పనిలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయాన్ని అన్ని ఫ్రాంచైజీలకు తెలియజేసిందట!పంజాబ్ కింగ్స్ మినహా అన్ని జట్ల ప్లేయర్లు మే 13లోగా తమతమ హెూం గ్రౌండ్స్‌లో అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఫ్రాంఛైజీలకు బీసీసీఐ సూచించినట్లు తెలుస్తోంది. మే 16 లేదా 17న టోర్నీని రీస్టార్ట్ చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. అలాగే తమ జట్లలోని ఫారిన్ ప్లేయర్ల ట్రావెలింగ్ ప్లాన్స్ తెలియాజేయాలని కోరినట్లు సమాచారం. దీంతో ఇప్పటికే భారత్ విడిచి వెళ్లిపోయిన ఆయా ప్లేయర్లను ఫ్రాంఛైజీలు వెనక్కి రప్పించడానికి ఏర్పాట్లు చేస్తున్నాయి. అయితే మే 13 వరకు ప్లేయర్లంతా అందుబాటులోకి వస్తే, త్వరగానే ప్రారంభించి మే 31 లేదా జూన్ 01న ఫైనల్ మ్యాచ్ జరిగే అవకాశాలు ఉన్నాయి. డబుల్ హెడర్ మ్యాచ్‌లు నిర్వహించి త్వరగా ముగించాలని ప్లాన్ చేస్తోందట. భద్రతా కారణాల వల్ల పంజాబ్, కోల్‌కతా స్టేడియాల్లో మ్యాచ్‌లు నిర్వహించకపోవచ్చు. మరి ఎక్కడెక్కడ మ్యాచ్‌లు నిర్వహించనుందో అనేది ఇంకా క్లారిటీ రావాల్సి ఉంది.కాగా, రసవత్తరంగా సాగుతున్న 2025 ఐపీఎల్ కు ఇటీవల బ్రేక్ పడింది. భారత్– పాక్ మధ్య యుద్ధ వాతావరణం కారణంగా మే 08న జరిగిన పంజాబ్– దిల్లీ మ్యాచ్‌ను అర్ధంతరంగా ఆపేశారు. టోర్నీని వారం రోజులపాటు వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం ప్రకటించింది. అలాగే ఎయిర్ పోర్ట్‌లు మూసివేయడం వల్ల ప్లేయర్లను ప్రత్యేక వందేభారత్ ట్రైన్‌లో దిల్లీకి పంపించేశారు. ఇక ఈ ఐపీఎల్ లో 58 మ్యాచ్‌లు ముగిశాయి. ఇంకా 16 మ్యాచ్‌లు (లీగ్ 12, ప్లే ఆఫ్స్ 4) నిర్వహించాల్సి ఉంది. ఇప్పటి వరకు జరిగిన మ్యాచ్‌ల ప్రకారం, ప్రస్తుతం పాయింట్ల టేబుల్‌లో గుజరాత్ జెయింట్స్ (16), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (16), పంజాబ్ కింగ్స్ (15), ముంబయి ఇండియన్స్ (14) జట్లు వరుసగా నాలుగు స్థానాల్లో ఉన్నాయి.





# ఆర్సీబీకి షాక్..!

## కీలక ప్లేయర్ దూరం..!!

అర్ధాంతరంగా రద్దయిన ఐపీఎల్ తిరిగి స్టార్ట్ అయ్యేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. దీనిపై త్వరలోనే ప్రకటన వెలువడొచ్చు. అయితే టోర్నీలో సూపర్ ఫామ్ లో ఉన్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు మాత్రం షాక్ తగిలే అవకాశముంది. జట్టు స్టార్ పేసర్ మిగతా మ్యాచ్ లకు అందుబాటులో ఉండే అవకాశం లేదని తెలుస్తోంది. ఇప్పటికే భుజం గాయంతో టోర్నీలో ఒక్క మ్యాచ్ కు తను దూరమైన సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో తను బెంచ్ కే పరిమితమయ్యాడు. అయితే గాయం నుంచి తానింకా కోలుకోక పోవడంతోపాటు కొన్ని అనుకూల పరిస్థితులు ఏర్పడటంతో ప్లే ఆఫ్స్ కు తను దూరమయ్యే అవకాశముందని తెలుస్తోంది. వచ్చేనెలలో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ ఇంగ్లాండ్ లో జరుగనున్న నేపథ్యంతో ముందు జాగ్రత్తగా తనను స్వదేశానికి ఆస్ట్రేలియా పిలిపించే అవకాశమున్నట్లు తెలుస్తోంది. నిజానికి గతేడాదిగా హేజిల్ వుడ్ గాయాలబారిన పడి ఉన్నాడు. గతంలో మోకాలి పిక్క, నడుం గాయం కారణంగా కొంతకాలం క్రికెట్ కు దూరమయ్యాడు. భారత్ తో జరిగిన బోర్డర్–గావస్కర్ ట్రోఫీకి కూడా తను దూరమయ్యాడు. ఈనేపథ్యంలో వచ్చేనెలలో సౌతాఫ్రికాతో జరిగే ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ లో పాల్గొనడం తనకు చాలా ఇంపార్టెంట్. ఈ నేపథ్యంలో గాయం మరింత ముదరకుండా తనను స్వదేశానికి రప్పించే అవకాశముంది. ఇక ఇప్పటికే నాకౌట్ రేస్ నుంచి దూరమైన సన్ రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడుతున్న పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్న మిషెల్ స్టార్క్ కూడా మెగా మ్యాచ్ నేపథ్యంలో స్వదేశానికి వెళ్లే అవకాశముందని తెలుస్తోంది. సరిహద్దు ఉద్రిక్తతల వల్ల ఐపీఎల్ కు అనుకోని గ్యాప్ వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఓవర్సీస్ ఆటగాళ్లు బ్రేక్ ఇచ్చిన 24గంటల లోపలే తమ దేశానికి వెళ్లి పోయారు. అలాగే సహాయక సిబ్బంది కూడా తమ కంట్రీలకు వెళ్లిపోయారు. వారు తిరిగి వచ్చి, ఆయా జట్లకు సేవలందించడం కాస్త కష్టంగా ఉంది. అయితే ఒకసారి షెడ్యూల్ ఖరారైన తర్వాత దీనిపై క్లారిటీ వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఇక ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు, ముంబై ఇండియన్స్, పంజాబ్ కింగ్స్ ప్లే ఆఫ్ రేసులో దూసుకుపోతున్నాయి. ఢిల్లీకి నాకౌట్ చాన్స్ పుష్కలంగా ఉండగా, లక్నో సూపర్ జెయింట్స్, డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ మాత్రం నాకౌట్ లో చోటు కోసం పోరాడుతున్నాయి. ఒక్క మ్యాచ్ ఓడిపోయినా అవి టోర్నీ నుంచి నిష్క్రమిస్తాయి. అలాగే సన్ రైజర్స్ తో పాటు రాజస్థాన్ రాయల్స్, చెన్నై సూపర్ కింగ్స్ ఇప్పటికే ప్లే ఆఫ్ రేసు నుంచి ఔటయ్యాయి.




# ఐపీఎల్ షెడ్యూల్‌లో స్వల్ప మార్పులు

**భారతదేశం, పాకిస్తాన్ మధ్య కాల్పుల విమరణ ఒప్పందం అనంతరం కొంతమేర పరిస్థితిలో మార్పులు కనిపిస్తున్నాయి. కానీ తాత్కాలికంగా ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత కొంతమేర తగ్గింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ పునఃప్రారంభానికి బీసీసీఐ ప్లాన్ చేస్తోంది. పాక్‌తో సరిహద్దులో ఉద్రిక్తతలు పెరగడంతో ఐపీఎల్ తాత్కాలికంగా నిలిపివేసిన బీసీసీఐ టోర్నమెంట్ రీస్టార్ట్ చేసే పనుల్లో బిజీగా ఉంది. మే 8న పాకిస్తాన్ సరిహద్దులోని పలు భారత నగరాల్లో దాడులకు యత్నించడంతోసీజన్ తాత్కాలికంగా నిలిపివేయడం తెలిసిందే.ప్రస్తుతం అందుతున్న సమాచారం మేరకు మే 16వ తేదీన ఐపీఎల్ తిరిగి ప్రారంభం కానుంది.**

కొన్ని రోజులపాటు మ్యాచ్‌లు నిర్వహించలేదు. దాంతో ఆ సమయాన్ని, తేదీలను భర్తీ చేయడానికి బీసీసీఐ, ఐపీఎల్ పాలకమండలి మరో నిర్ణయం తీసుకుంటోంది. %ఖ్రూ% షెడ్యూల్‌లో మరిన్ని చేసే అవకాశం ఉంది. డబుల్ హెడర్ మ్యాచ్‌లు నిర్వహణతో ఇటీవల వారం రోజులు నిలిపివేసిన మ్యాచులను ఒకేరోజు రెండు మ్యాచ్‌ల నిర్వహణతో కంప్లీట్ చేయాలని చూస్తున్నారు. మే 25 నుంచి మే 30 లోపు ఐపీఎల్ సీజన్ ముగించాలని లక్ష్యంగా పెట్టుకుంది బీసీసీఐ. %ఖ్రూ% పూర్తయిన వెంటనే టీమిండియా 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. మూడు రోజుల కిందట పాకిస్తాన్ ఒక్కసారిగా భారత్ లోని పలు నగరాలపై దాడికి యత్నించింది. ఓ వైపు భారత్ మేం కేవలం ఉగ్రవాదులు లక్ష్యంగా దాడి చేశామని, పాక్ ఆర్మీ జోలికిగానీ, పాక్ పౌరుల జోలికి వెళ్లలేదని స్పష్టంగా చెప్పింది. పాక్ మాత్రం ఉగ్రవాదులకు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించింది. ఆపై భారత్ లోని నగరాలపై డ్రోన్ దాడులకు యత్నించగా భారత బలగాలు అలవోకగా తిప్పికొట్టాయి. పాక్ కుయుక్తులను, డ్రోన్ దాడులను భారత దళాలు విజయవంతంగా అడ్డుకున్నాయి, కానీ ధర్మశాలతో సహా అనేక నగరాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. ఈ సమయంలో స్థానిక స్టేడియంలో పంజాబ్ కింగ్స్ (, ఢిల్లీ క్యాపిటల్స్ ( మధ్య మ్యాచ్ జరుగుతోంది. కానీ స్టేడియం లైట్లు ఆపివేసిన వెంటనే ఆటగాళ్లను ప్రత్యేక రైలు ఏర్పాటు చేసి అక్కడి నుంచి సురక్షితంగా తరలించారు. ఆ మ్యాచ్ అధికారికంగా రద్దు చేసినట్లు బీసీసీఐ ప్రకటించింది. 2025లో ఇప్పటివరకు 57 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. ఇప్పుడు, 12 లీగ్-స్టేజ్ మ్యాచ్‌లు, 4 ప్లేఆఫ్ మ్యాచ్‌లు పెండింగ్ ఉన్నాయి. మొదట్లో ప్లేఆఫ్ మ్యాచ్‌లను నిర్వహించడానికి హైదరాబాద్, కోల్‌కతా వేదికలు షెడ్యూల్ చేశారు. హైదరాబాద్‌లో క్వాలిఫైయర్ 1తో పాటు ఎలిమినేటర్, కోల్‌కతాలో క్వాలిఫైయర్ 2 సహా ఐపీఎల్ ఫైనల్ నిర్వహించనున్నారు. ఇటీవల పాక్‌తో ఉద్రిక్తతల కారణంగా, మిగిలిన మ్యాచ్‌లను దక్షిణ భారత్‌లోని చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌కు వేదికలను మార్చాలని పరిశీలిస్తోంది.

## మదర్స్ డే సందర్భంగా 'ఫై డే' మూవీ నుంచి 'అమ్మ' పాటను విడుదల చేసిన ఏపీ హోం మినిస్టర్ వంగలపూడి అనిత.. ఘనంగా సాంగ్ లాంచ్ ఈవెంట్

దియా రాజ్, ఇనయ సుల్తానా, రిహానా, వికాస్ వశిష్ఠ, రోహిత్ బొడ్డపాటి హీరో హీరోయిన్స్‌గా నటించిన చిత్రం 'ఫై డే'. ఈ చిత్రాన్ని శ్రీ గణేష్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ మీద కేసనకుర్తి శ్రీనివాస్ నిర్మించారు. ఈ సినిమాను డిఫరెంట్ సస్పెన్స్ థ్రిల్లర్ కథతో ఈశ్వర్ బాబు ధూళిపూడి తెరకెక్కించారు. ప్రస్తుతం షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి.
ఇప్పటికే 'ఫై డే' నుంచి వచ్చిన పోస్టర్లు సినిమా మీద అంచనాల్ని పెంచేసాయి. తాజాగా మదర్స్ డే సందర్భంగా అమ్మ ప్రేమను చాటే పాటను రిలీజ్ చేశారు. అమ్మ అంటూ సాగే ఈ పాటను ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత



ఆదివారం నాడు రిలీజ్ చేశారు. అనంతరం ఈ పాటను చూసి చిత్రయూనిట్‌ను అభినందించారు. అమ్మ ప్రేమను చాటి చెప్పేలా ఎంతో అందంగా పాటను చిత్రీకరించారని ప్రశంసించారు. త్రయూనిట్ కు ఆమె ఆల్ ది బెస్ట్ తెలిపారు. ఈ పాటను స్నిగ్ధ నయని ఆలపించారు. మధు కిరణ్ సాహిత్యం ప్రతీ ఒక్కరి మనసుల్ని కదిలించేలా ఉంది. ప్రజ్వల్ క్రిష్ బాణీ ప్రతీ ఒక్కరి హృదయాన్ని తాకేలా ఉంది. ప్రస్తుతం ఈ పాట మదర్స్ డే స్పెషల్‌గా నెట్టింట్లో వైరల్ అయ్యేలా ఉంది. సాంగ్ లాంచ్ అనంతరం నిర్మాత కేసనకుర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ .. 'డైరెక్టర్ ఈశ్వర్ బాబు వల్లే ఈ 'ఫై డే' చిత్రాన్ని నిర్మించాను. ఆయన చెప్పిన కథ నాకు చాలా కనెక్ట్ అయింది. నేను ఎదిగి ప్రయోజకుడ్ని అయ్యే టైంకి మా అమ్మ గారు చనిపోయారు. నా ఎదుగుదలను మా అమ్మ చూడలేదు. ఇక ఈశ్వర్ చెప్పిన కథ నా మనసుకు తాకింది. మదర్స్ డే సందర్భంగా అమ్మ పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది' అని అన్నారు.
డైరెక్టర్ ఈశ్వర్ బాబు మాట్లాడుతూ .. ''ఫై డే' సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు ప్రస్తుతం జరుగుతున్నాయి. పహల్గాం అటాక్ తరువాత నా మనసు కదిలిపోయింది. నాకు సామాజిక బాధ్యత ఉంది. గతంలో నేను గాడ్సే మీద సినిమా తీశాను. సోషల్ మీడియా వాడకం వల్ల ఇప్పుడు గాడ్సే గురించి ఎక్కువగా తెలుసుకుంటున్నారు. ఈ 'ఫై డే' చిత్రంలో మదర్ సెంటిమెంట్ ఎక్కువగా ఉంటుంది. మదర్స్ డే సందర్భంగా 'అమ్మ' పాటను రిలీజ్ చేయడం ఆనందంగా ఉంది. మా సినిమాను చూసిన తరువాత ప్రతీ తల్లి తన కొడుకుని ఓ ఛత్రపతి శివాజీలా, మహారాణా ప్రతాప్ సింగ్‌లా పెంచుతారు. పోరాడే శక్తిని అమ్మ మాత్రమే ఇస్తుంది' అని అన్నారు. హీరో రోహిత్ మాట్లాడుతూ .. 'స్నిగ్ధ పాడిన అమ్మ పాట నన్ను కదిలించింది. ఈ కథను ఈశ్వర్ గారు చెప్పినప్పుడు కాస్త షాక్ అయ్యాను. ఈ మూవీలో ప్రతీ సీన్ ఎంగేజింగ్‌గా ఉంటుంది. అమ్మలందరికీ హ్యాపీ మదర్స్ డే. చిన్నప్పటి నుంచీ నా ప్రతీ అడుగులో మా అమ్మ తోడుగా ఉండేవారు' అని అన్నారు. దియా రాజ్ మాట్లాడుతూ .. 'స్నిగ్ధ ప్రాణం పెట్టి అమ్మ పాటను అద్భుతంగా పాడింది. నాకు ఈ చిత్రంలో ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. మా అందరినీ కెమెరామెన్ అందంగా చూపించారు. నాకు ఈ చిత్రంలో సపోర్ట్ చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.
రిహాన మాట్లాడుతూ .. ''ఫై డే' సినిమా గురించి ఇప్పుడే ఎక్కువగా చెప్పలేను. స్నిగ్ధ పాడిన అమ్మ పాట అందరినీ కదిలిస్తుంది. నాకు ఈ చిత్రంతో మంచి టీం దొరికింది. అందరికీ ఆల్ ది బెస్ట్' అని అన్నారు.
నటి కల్పిక మాట్లాడుతూ .. ''అమ్మ' పాట ఎంతో ఎమోషనల్‌గా ఉంది. ప్రతీ అమ్మాయిలో అమ్మతనం ఉంటుంది.. బిడ్డను కంటేనే అమ్మ అని చెప్పలేం. ఈ పాట మహిళలందరికీ అంకితం' అని అన్నారు.
చైల్డ్ ఆర్టిస్ట్ గుడ్డు మాట్లాడుతూ .. ''ఫై డే' సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్' అని అన్నారు.
సింగర్, నటి స్నిగ్ధ మాట్లాడుతూ .. 'బార్డర్‌లో మన కోసం పోరాడుతున్న సైనికుల్ని కన్న తల్లులందరికీ మదర్స్ డే శుభాకాంక్షలు. వాళ్ల త్యాగం మరవలేనిది. ఈ చిత్రంలో అమ్మ పాటను పాడినందుకు ఆనందంగా ఉంది. ఇందులో మంచి పాత్రని కూడా పోషించాను. చాలా ఎంజాయ్ చేస్తూ షూటింగ్ చేశాం. నాకు ఈ పాటను పాడే అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు ఎప్పటికీ రుణ పడి ఉంటాను' అని అన్నారు.ఇనయ సుల్తానా మాట్లాడుతూ .. 'దర్శకుడు ఈశ్వర్ 'ఫై డే' మూవీని అద్భుతంగా తెరకెక్కించారు. ప్రతీ ఒక్క పాత్రను చక్కగా మలిచారు. నిర్మాత శ్రీనివాస్ ఈ మూవీ కోసం చాలా కష్టపడ్డారు. దియా, రిహాన అద్భుతంగా నటించారు. స్నిగ్ధ పాడిన అమ్మ పాటను వింటే నా కంట్లోంచి నీళ్లు వచ్చాయి. ఈ చిత్రంలో నాకు ఇంత మంచి పాత్రను ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్' అని అన్నారు.

## షష్టి పూర్తి ' సినిమా కోసం ఇళయరాజా సంగీత దర్శకత్వంలో తొలిసారి తెలుగు పాట పాడిన యువన్ శంకర్ రాజా

తండ్రి ఇళయరాజా బాటలో నడిచి సంగీత దర్శకునిగా తనకంటూ ఓ ప్రత్యేకతను సొంతం చేసుకున్న యువన్ శంకర్ రాజా , గాయకునిగా కూడా ఎన్నో సూపర్ డూపర్ హిట్ సాంగ్స్ పాడారు. ముఖ్యంగా ఇళయరాజా స్వర సారధ్యంలో కొన్ని తమిళ పాటలు పాడిన యువన్ శంకర్ రాజా , తొలిసారిగా ' షష్టి పూర్తి ' సినిమా కోసం తెలుగులో పాట పాడారు. ఆ క్రెడిట్, ఆ లక్ తమకు దక్కడం పట్ల చాలా ఆనందం వెలిబుచ్చారు నిర్మాత రూపేష్ , దర్శకుడు పవన్ ప్రభ .
డా. రాజేంద్రప్రసాద్ , అర్చన ముఖ్య తారలుగా , రూపేష్ , ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా పవన్ ప్రభ దర్శకత్వంలో మా ఆయి ( MAA AAIE ) ప్రొడక్షన్స్ పతాకం పై రూపేష్ నిర్మించిన ' షష్టిపూర్తి ' చిత్రం ఈ నెల 30 న విడుదల కానుంది. ఇప్పటి వరకు ఈ సినిమా లోని రెండు పాటలను,టీజర్ ను విడుదల చేయగా విశేష ఆదరణ లభించింది. ఇప్పుడు మూడో పాట " రాత్రంతా రచ్చే – మరి నువ్వంటే పిచ్చే , నీ మాటే నచ్చే – మది మరుమల్లె విచ్చే, చూస్తే పడతా – చేస్తే చెడతా కట కటా ..! ,



పద – దోస్తీ కడతా – కుస్తీ పడతా –వలపు వాకిటా ..! " ను విడుదల చేశారు. చైతన్య ప్రసాద్ రచించిన ఈ పాటను యువన్ శంకర్ రాజా , నిత్య శ్రీ ఆలపించారు. జంగ్లీ మ్యూజిక్ సంస్థ ఈ పాటను ఆన్ లైన్ లో రిలీజ్ చేసింది. ఈ సందర్భంగా యువన్ శంకర్ రాజా మాట్లాడుతూ – "మా నాన్న సంగీత దర్శకత్వంలో ఈ తెలుగు పాట పాడినందుకు చాలా ఆనందంగా ఉంది. ఇది చాలా కూల్ సాంగ్. మీ అందరికీ నచ్చుతుందనే అనుకుంటున్నాను. నేను కూడా ఈ 'షష్టిపూర్తి' టీమ్ లో భాగమైనందుకు ఐ యామ్ వెరీ హ్యాపీ " అని చెప్పారు.
దర్శకుడు పవన్ ప్రభ , నిర్మాత – కథానాయకుడు రూపేష్ ఈ పాట గురించి వివరిస్తూ – " సరిగ్గా సినిమా ఓపెనింగ్ జరిగిన రోజునే ఈ ట్యూన్ ఇచ్చారు ఇళయరాజా గారు . ఈ సిట్యుయేషన్ కి , ఈ పాట మూడ్ కి యువన్ శంకర్ రాజా వాయిస్ అయితే పర్ఫెక్ట్ అని అనుకున్నాం. కానీ, ఇళయరాజా గారు వేరే కొత్త తమిళ సింగర్ తో ఈ పాట పాడించేశారు. తర్వాత మేం పట్టుపట్టడంతో యువన్ శంకర్ రాజాతో పాడించారు. పాట వింటే మీకే అర్ధమవుతుంది, యువన్ ఎంత బాగా పాడారో అని. ఇప్పటివరకు విడుదలైన రెండు పాటలు ఒకెత్తయితే, ఈ పాట ఫుల్ రొమాంటిక్ జోష్ తో ఉంటుంది. ఈ సినిమా మొత్తం మీద బాగా ఖర్చు పెట్టి తీసిన పాట ఇదే. ప్రసిద్ధ కళా దర్శకులు తోట తరణి గారు ఈ పాట కోసం నాలుగు సెట్లు వేశారు. పాట చాలా రిచ్ గా బాగా వచ్చింది" అని చెప్పారు.

## మాస్ కా దాస్ విశ్వక్సేన్, తారక్ సినిమాస్, వన్మయే క్రియేషన్స్' గ్లోబల్ ఫిల్మ్ #CULT - 40 మంది న్యూ కమ్మర్స్ ని పరిచయం చేస్తూ గ్రాండ్ గా లాంచ్, రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం


మాస్ కా దాస్ విశ్వక్సేన్ సినిమా పరిశ్రమలో తన వెర్సటాలిటీని నిరూపించుకుంటున్నారు. నటనతో మాత్రమే పరిమితం కాకుండా, ఇప్పటికే ఫలక్‌నుమా దాస్, దాస్ కా ధమ్కీ సినిమాలతో దర్శకుడు, నిర్మాత, రచయితగా తన ప్రతిభను చాటారు. ఇప్పుడు ఆయన నెక్స్ట్ ప్రాజెక్ట్ #CULT కోసం సిద్ధమవుతున్నారు. ఈ సినిమాను తారక్ సినిమాస్, వన్మయే క్రియేషన్స్ బ్యానర్లపై కరాటే రాజు, సందీప్ కాకర్ల



నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి విశ్వక్సేన్ దర్శకుడిగానే కాదు కథ కూడా స్వయంగా రాసుకున్నారు. ఇది మరొక ప్రత్యేకమైన క్రియేటివ్ జర్నీ.
న్యూ ఏజ్ పార్టీ థ్రిల్లర్‌గా, వాస్తవ ఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న #CULT ట్రెడిషనల్ ఫార్ములాలను చెరిపేసేలా ఉంది. ఈ సినిమా పోస్టర్‌లో గోట్ మాస్క్ ధరించిన ప్రొటగనిస్ట్, వైబ్రెంట్ బ్యాక్ డ్రాప్, కంటైనర్లు కనిపించాయి. ఇవి సినిమా యూనిక్ నెస్ ని సూచిస్తున్నాయి. ఈ సినిమా ఆడియన్స్ కి నెవర్ బిఫోర్ ఎక్స్ పీరియన్స్ అందించబోతోంది.
ఈ సినిమా రామానాయుడు స్టూడియోలో గ్రాండ్‌గా లాంచ్ అయ్యింది. ఈ కార్యక్రమానికి కోర్ టీమ్ తో పాటు పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఎస్ రాధాకృష్ణ (చిన్నబాబు) టైటిల్ లోగోను లాంచ్ చేశారు. తలసాని శ్రీనివాస్ యాదవ్ ముహూర్తపు షాట్‌కు కెమెరా స్విచ్ ఆన్ చేశారు, అల్లు అరవింద్ క్లాప్ కొట్టారు. ప్రారంభోత్సవంతో పాటు రెగ్యులర్ షూటింగ్ కూడా నేడు ప్రారంభమైంది.ఈ సినిమాలో విశ్వక్సేన్ 40 మంది కొత్త నటులను పరిచయం చేస్తున్నారు. ఆయన విజన్ కి మద్దతు ఇస్తూ అనుభవజ్ఞులైన టెక్నీషియన్లు పని చేస్తున్నారు. ప్రముఖ దర్శకుడు తరుణ్ భాస్కర్ డైలాగ్స్‌ను అందించగా, KGF, సలార్ ఫేమ్ రవి బస్రూర్ సంగీతాన్ని సమకూర్చుతున్నారు. సినిమాటోగ్రఫీ అర్వింద్ విష్వనాథన్, ఎడిటింగ్ రవి తేజ గిరిజాల, ఆర్ట్ డైరెక్షన్‌ను అర్వింద్ ములే నిర్వహిస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకునేలా #CULT తెలుగు, హిందీ, జపనీస్, స్పానిష్ , ఇంగ్లీష్ భాషల్లో విడుదల కాబోతోంది.

## ఐబిఎం ప్రొడక్షన్ హౌస్ నూతన చిత్రానికి "ప్రేమిస్తున్నా" టైటిల్ ఖరారు !!!

వరలక్ష్మీ పప్పుల ప్రజెన్స్ లో కనక దుర్గారావు పప్పుల నిర్మాతగా భాను దర్శకత్వంలో సరికొత్త ప్రేమకథతో రాబోతున్న సినిమాకు ప్రేమిస్తున్నా టైటిల్ ను ఖరారు చేశారు. సాత్విక్ వర్మ, ప్రీతి నేహా హీరో హీరోయిన్లు గా నటించారు. అన్ని ప్రేమకథల్లోనూ ప్రేమ ఉంటుంది, కానీ ఈ ప్రేమకథలో ఆకాశమంత ప్రేమ అనంతమైన ప్రేమ ఉంటుంది,
లవ్ లో ఇదివరకు ఎవ్వరూ టచ్ చెయ్యని ఒక డిఫరెంట్ పాయింట్ తో ప్రేమిస్తున్నా సినిమాను తెరకెక్కించారు దర్శకుడు భాను. యంగ్ జనరేషన్ మళ్ళీ మళ్ళీ చూడాలనుకునే అనేక ఎలిమెంట్స్ ఈ సినిమాలో ఉండబోతున్నాయి. సాలూరి రాజేశ్వర రావు గారి కుటుంబం నుండి వస్తోన్న సిద్ధార్థ్ సాలూరి ఈ సినిమాకు అద్భుతమైన సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా కోసం ఐదు సూపర్బ్ సాంగ్స్ ను ఇచ్చారు. ఇదొక మ్యూజికల్ లవ్ స్టోరీ కాబోతోంది. ప్రముఖ రచయితలు సాహిత్యం అందించారు.
భాస్కర్ శ్యామల ఈ సినిమాకు తనదైన స్టైల్ లో సినిమాటోగ్రఫీ అందించారు, అనిల్ కుమార్ అచ్చు గట్ల ఈ సినిమాకు ఆలోచింపజేసే విధంగా సంభాషణలు రాయడం జరిగింది, ఈ సినిమాకు నిర్వహణ మర్రి రవికుమార్, ఈ చిత్రంలో ఇద్దరు ప్రముఖ నటులు ముఖ్య పాత్రల్లో నటించారు, వారి వివరాలు త్వరలో తెలియనున్నాయి.సంగీతమే ప్రధానంగా సాగే ఈ ప్రేమకథలో సాత్విక



వర్మ, ప్రీతి నేహా ఇద్దరూ పోటీపడి నటించారు, వీరిమధ్య వచ్చే సన్నివేశాలు చాలా ఆసక్తికరంగా, నెక్స్ట్ ఏం జరుగుతుందో అనే సస్పెన్స్ తో దర్శకుడు భాను రూపొందించారు.

## విజయ్ మిల్టన్ దర్శకత్వంలో యూత్‌ఫుల్ హీరో రాజ్‌తరుణ్ కథానాయకుడిగా తమిళ, తెలుగు ద్విభాషా చిత్రం

తెలుగులో ఉయ్యాల జంపాల చిత్రంతో కథానాయకుడిగా పరిచయమై తొలిచిత్రంతోనే విజయాన్ని అందుకుని ఆ తరువాత కుమారి 21ఎఫ్, సినిమా చూపిస్తా మామ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలతో అందర్ని అలరించిన కథానాయకుడు రాజ్‌తరుణ్. సినిమా సినిమాకు వైవిధ్యాన్ని చూపెట్టే ఈ క థానాయ కుడు తమిళంలో కూడా అ డుగుపెడుతున్నాడు. నేడు రాజ్‌తరుణ్ పుట్టిన



రోజు సందర్భంగా ఆయన నూతన చిత్రం విశేషాలను ప్రకటించారు. రాజ్ తరుణ్ కథానాయకుడిగా తమిళ, తెలుగు, భాషల్లో ద్విభాషా చిత్రంగా ఏకకాలంలో ఈ చిత్రం రూపొందనుంది. ఈ చిత్రానికి తమిళంలో టాప్ హీరోలు విజయ్, అజిత్ వంటి హీరోలు నటించిన చిత్రాలతో పాటు సుమారుగా నలభై మూడుకి పైగా సుప్రసిద్ధ చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేయడంతో పాటు విక్రమ్, విజయ్ ఆంటోని, శివరాజ్‌కుమార్‌లు నటించిన చిత్రాలతో పాటు గోలీసోడా, గోలీసోడా2, గోలీసోడా రైజింగ్, భైరాగి, కడుగు వంటి చిత్రాలతో దర్శకుడిగా కూడా తన ప్రతిభను నిరూపించుకున్న పాపులర్ సినిమాటోగ్రఫర్ అండ్ దర్శకుడు విజయ్ మిల్టన్ తాజాగా తన దర్శకత్వంలో రూపొందబోయే చిత్రంతో హీరో రాజ్ తరుణ్‌ను కోలీవుడ్‌కు హీరోగా పరిచయం చేస్తున్నాడు. గోలీసోడా ఫ్రాంఛైజీలో భాగంగా రాజ్‌తరుణ్‌తో ఈ చిత్రాన్ని ఆయన తెరకెక్కించబోతున్నాడు. రఫ్‌నోట్ ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమా నిర్మాణం కానుంది. ఈ చిత్రంలో రాజ్ తరుణ్ కంప్లీట్ న్యూ అవతార్‌లో ఆడియన్స్‌కు సర్‌ప్రైజ్ ఇచ్చే విధంగా పూర్తి వైవిధ్యమపాత్రలో కనిపిస్తాడని, న్యూ షేడ్ యాక్షన్ ప్యాక్‌డ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రం ఓ విభిన్నమైన కథతో, స్ట్రాంగ్ స్క్రీన్‌ప్లేతో ఉంటుందని, ఈ చిత్రంలో కోలీవుడ్‌లోకి రాజ్ తరుణ్ ఎంట్రీ ఎంతో గ్రాండ్‌గా, పవర్‌ఫుల్‌గా ఉంటుందని చెబుతున్నారు మేకర్స్. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో తెలుస్తాయి.

## లెవెన్ కథ, కంటెంట్ ని నమ్ముకొని చేసిన సినిమా

### తప్పకుండా నవీన్ చంద్ర కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ అవుతుంది: ప్రీరిలీజ్ ఈవెంట్ లో పీపుల్ స్టార్ సందీప్ కిషన్

నవీన్ చంద్ర హీరోగా నటించిన బైలింగ్వల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఎలెవెన్. సుందర్ సి వద్ద కలకలప్పు 2, వంద రాజవతాన్ వరువేన్, యాక్షన్ వంటి చిత్రాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేసిన లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వం వహించారు. AR ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మించిన లెవెన్, విమర్శకుల ప్రశంసలు పొందిన సిలా నేరంగలిల్ సిలా మణిధర్గల్, సెంబి చిత్రాల విజయం తర్వాత వారి మూడవ వెంచర్. ఈ చిత్రం ఈ వేసవిలో అద్భుతమైన సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. రుచిర ఎంటర్టైన్మెంట్స్ ప్రముఖ డిస్ట్రిబ్యూటర్ ఎన్ సుధాకర్ రెడ్డి ఈ సినిమా థియేట్రికల్ హక్కులను సొంతం చేసుకున్నారు. మే 16న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. పీపుల్ స్టార్ సందీప్ కిషన్ చీఫ్ గెస్ట్ గా హాజరైన ఈ వేడుక చాలా గ్రాండ్ గా జరిగింది.

ప్రీరిలీజ్ ఈవెంట్ లో పీపుల్ స్టార్ సందీప్ కిషన్ మాట్లాడుతూ..అందరికీ నమస్కారం. సీజ్ ఫైర్ సమాచారం వచ్చిన తర్వాత ఈ వేడుకకు రావడం చాలా ఆనందంగా ఉంది. మన కోసం ప్రాణం పెట్టి పోరాడుతున్న ఇండియన్ ఆర్మీకి బిగ్ సెల్యూట్. ఒక నటుడిగా సైనికులకి ఎంత సహాయం చేయగలనో అది చేస్తాను. మీరు కూడా మీ వంతు కుదిరిన సహాయం చేయాలని కోరుకుంటున్నాను. వారు మన సహాయం కోసం ఆధారపడలేదు. వారి త్యాగానికి ఇది మన బాధ్యత. సినిమా విషయానికొస్తే.. ఈ వేడుకకు వచ్చే ముందు ఇది నవీన్ సినిమా. టైటిల్ లెవన్ ఇదొక్కటి మాత్రమే నాకు తెలుసు. తనకి మంచి జరగాలని సినిమా మంచి విజయం సాధించాలని కోరుకున్నాను. నవీన్ నాకంటే సీనియర్. తన ప్రతి సినిమా తన టాలెంట్ తోనే తెచ్చుకున్నాడు. ఆడిషన్స్ ఇచ్చే తెచ్చుకున్నాడు. తన ప్రతిభను గుర్తించే అవకాశం వచ్చింది. అదృష్టాన్ని కాకుండా కేవలం కష్టాన్ని మాత్రమే నమ్ముకున్న యాక్టర్ నవీన్ . తన ప్రతి సినిమాలో ద బెస్ట్ పర్ఫార్మెన్స్ ఉంటుంది. నవీన్ కి ఇది గుడ్ డే. తెలుగు తమిళ్ బైలింగ్వల్ చేయడం అంటే డబ్బులతో పోరాటం. ప్రతి సీన్ 2 సార్లు చేయాలి. రెండు చోట్ల ప్రమోషన్ చేయాలి .ఇది తెలుగు సినిమానా తమిళ్ సినిమానా అని ప్రతి ఒక్కరికి వివరణ ఇచ్చుకోవాలి. ఇవన్నీ దాటి కూడా చేయడానికి కారణం అక్కడున్న ఆడియన్స్ పట్ల భాష పట్ల ప్రేమ. ఆడియన్స్ మన కష్టానికి తగిన ప్రేమ ఇవ్వరా అనే ఒక గుడ్డి కోరిక. ఈ సినిమా నవీన్ కి చాలా మంచి సక్సెస్ ఇస్తుందని కోరుకుంటున్నాను. సినిమా మీద విపరీతమైన పాషన్ ఉంటేనే ఇలాంటి సినిమాలు వస్తాయి. ఈ సినిమా ట్రైలర్ చూశాను ట్రైలర్లో క్రాఫ్ట్ చాలా బాగుంది. డైరెక్టర్ లోకేష్ చాలా అద్భుతంగా సినిమాని తీసాడు అనిపించింది. ఇది కథని కంటెంట్ ని నమ్ముకుని చేసిన సినిమా. నటీనటులు టెక్నీషియన్స్ ద బెస్ట్ ఇచ్చారని అనిపిస్తోంది. ఇమాన్ గారి మ్యూజిక్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఫస్ట్ తెలుగు సినిమా నాతోనే చేశారు. ఆయన మరిన్ని తెలుగు సినిమాలు చేయాలని కోరుకుంటున్నాను. మే 16న ఈ సినిమా రాబోతుంది. అందరూ థియేటర్స్ లో చూడండి. నవీన్ కి ఒక మంచి హిట్ రావాలని కోరుకుంటున్నాను'అన్నారు

హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మనల్ని రక్షించడానికి వీరోచితంగా పోరాడుతున్న మన సైనికులకి బిగ్ సెల్యూట్. జైహింద్. ఈ సినిమా విషయానికొస్తే.. ఇప్పటివరకు సినిమా చూసిన వాళ్ళందరూ కూడా చాలా బాగుందని చెప్పారు. వాళ్ల రియాక్షన్స్ చూసినప్పుడు నాకు మరింత కాన్ఫిడెన్స్ వచ్చింది. మే 15న ఈ సినిమా పెయిడ్ ప్రీమియర్స్ ని ప్లాన్ చేశాం. పెయిడ్ ప్రీమియర్స్ నుంచి చూసి ఆడియన్స్ బయటకు వచ్చినప్పుడు నేను అక్కడే నిల్చుని ఉంటాను ఒకవేళ మీకు సినిమా నచ్చకపోయి ఉంటే మీ టికెట్ ని వెనక్కి అడిగే హక్కు మీకు ఉంది. ఒకవేళ సమయం వృధా అయిందని అనిపించినా ప్రశ్నించే హక్కు కూడా మీకు ఉంటుంది. నేను చేసే కథలు పాత్రలు బావుంటాయని ప్రేక్షకులు మొదటినుంచి ప్రశంసిస్తున్నారు. ఆ గౌరవానికి రిటర్న్ గా ఈ సినిమా ఉంటుందని నమ్ముతున్నాను. ఈ సినిమాని నిర్మాతలు ఎంతో ఫ్యాషన్తో తీశారు. పోస్ట్ ప్రొడక్షన్ కోసం రెడ్ చిల్లీస్ ని తీసుకొచ్చారు. అది ఈ సినిమా మీద ఆయనకున్న నమ్మకం. ఆడియన్స్ కి గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని ఉద్దేశంతో ఈ సినిమా కోసం అందరూ చాలా హార్డ్ వర్క్ చేశారు. మే 16న సినిమా రిలీజ్ అవుతుంది. నా కథే నా బలం. ఖచ్చితంగా ఈ సినిమా మీకు నచ్చుతుంది . ఈ సినిమాలో ఉన్న యూనిక్ కాన్సెప్ట్ ని ఇప్పటివరకు మీరు ఏ థ్రిల్లర్ లో కూడా చూసి ఉండరు. ఒక 30 మినిట్స్ చాలా ఎమోషన్ కి గురి అవుతారు. ఆ ఎమోషన్ ఆడియన్స్ కి ఒక మెమొరబుల్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. మా ట్రైలర్ ని లాంచ్ చేసిన కమల్ హాసన్ గారికి ధన్యవాదాలు. ఆయన లాంచ్ చేయడంతో ట్రైలర్ చాలా అద్భుతమైన రీచ్ తో వెళ్ళింది. ధనుష్ గారు ఆర్య గారు సిమ్బు గారు శ్రీ విష్ణు గారు సందీప్ కిషన్ గారు సుహాస్ విశ్వక్సేన్ అందరికీ ధన్యవాదాలు. నేను అడిగినప్పుడల్లా ఈ సినిమా కోసం అన్ని విధాలుగా సపోర్ట్ చేశారు. ఈ వేడుకకు వచ్చిన గెస్ట్ లందరూ చాలా నిజాయితీగా నేను సంపాదించుకున్న వాళ్ళు. నేను ఏ సినిమా చేసిన సపోర్ట్ చేసే మీడియాకి ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఈ సినిమాలో నటించిన నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. కిరీటి, రవి వర్మ గారు, శశాంక్, అభిరామి గారు అందరు కూడా చాలా అద్భుతంగా పెర్ఫాం చేశారు. ప్రొడ్యూసర్ గా యాక్టర్ గా నన్ను నమ్మినందుకు రియాకి థాంక్యూ. నన్ను నమ్మి ఇంత పెద్ద బడ్జెట్ పెట్టినందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. ఇమాన్ అమేజింగ్ మ్యూజిక్ ఇచ్చారు. కష్టపడుతున్నాను మంచి మంచి సినిమాలు చేస్తున్నాను. మే 16న ఈ సినిమా వస్తుంది. కచ్చితంగా ఈ సినిమా మీకు నచ్చుతుంది. డైరెక్టర్ లోకేష్ సినిమాని చాలా అద్భుతంగా తీశాడు.



తెలుగు తమిళ్ రెండిట్లోనూ ద బెస్ట్ పెర్ఫార్మన్స్ ని రాబట్టుకున్నాడు. ఈ సినిమాని ఫస్ట్ టైం చూసినప్పుడు ఒకలా అనిపిస్తుంది. సెకండ్ టైం చూసినప్పుడు మరో కోణం కనిపిస్తుంది. మీకు ఫస్ట్ టైం నచ్చితే సెకండ్ టైం తప్పకుండా చూడండి. అలాగే ఈ సినిమా టైటిల్ లోనే చాలా క్లూస్ ఉన్నాయి. ఎవరైనా ఆ క్లూస్ ని డీకోడ్ చేస్తే వాళ్ళకి చాలా మంచి గిఫ్ట్ ఇస్తాను. నేను ఏ సినిమా చేసిన నాకు సపోర్ట్ గా ఉండే వ్యక్తి సందీప్ కిషన్. తను ఈరోజు గెస్ట్ గా రావడం చాలా హ్యాపీగా ఫీల్ అవుతున్నాను'అన్నారు.

డైరెక్టర్ లోకేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ వేడుకకు అతిథులుగా వచ్చిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఒక సినిమాకి స్టార్ కాస్ట్ సరిగ్గా సెట్ అయిందంటే ఆ సినిమా సగం గెలిచినట్లే. ఆ రకంగా ఈ సినిమా సగం గెలిచింది . ఇందులో నటించిన అందరూ కూడా మంచి పెర్ఫార్మర్స్. ఇమాన్ గారి మ్యూజిక్ ఈ సినిమాకి పెద్ద పిల్లర్. సినిమా చూసిన ఆడియోన్స్ ఎక్సలెంట్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ అని చెప్తారు. డిఓపి కార్తిక్ నాకు బ్యాక్ బోన్. తన విజువల్స్ లేకపోతే ఈ సినిమా పాజిబుల్ అయ్యేది కాదు. నవీన్ గారికి కలిసి కథ చెప్పాను. కథ విన్న దగ్గర్నుంచి ఈరోజు వరకు ఆయన తన ప్రతి ఎఫర్ట్ ఈ సినిమా కోసం పెట్టారు. డైరెక్టర్ కి ఏం కావాలో డైరెక్టర్లు మనసులోని మాటని తెలుసుకునే యాక్టర్ నవీన్ గారు. ఆయన కళ్ళతోనే మనకు కావాల్సిన ఎక్స్ప్రెషన్ ని ఇవ్వగలరు. ఆయన ఫ్యూచర్లో మరిన్ని గొప్ప సినిమాలు చేస్తారు. నిర్మాతలు చాలా సపోర్ట్ చేశారు. ఈ సినిమా తప్పకుండా వారికి మంచి విజయాన్ని ఇస్తుందని నమ్మకం ఉంది.చాలా నిజాయితీతో తీసిన సినిమా ఇది. తప్పకుండా సినిమా చూడండి ఇది మీ విష్ లిస్టులో ఉండే సినిమా అవుతుంది'అన్నారు

డైరెక్టర్ కరుణకుమార్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం .ఈ సినిమా వేడుకకు రావడానికి కారణం నవీన్ చంద్ర గారు. ప్రతి సినిమాని ప్రతి క్యారెక్టర్ని తన సినిమా లాగా భావించి చేసే నటుడు నవీన్ చంద్ర గారు. మట్కాలో ఆయనతో వర్క్ చేసిన తర్వాత మా అనుబంధం మరింత పెరిగింది. ఇప్పుడు చేయబోతున్న సినిమాలో ఆయనే హీరో కావడం చాలా ఆనందాన్నిస్తుంది. మే 16న అందరూ థియేటర్స్ వచ్చి లెవన్ సినిమాని విజయవంతం చేయాలని కోరుకుంటున్నాను. .

హీరోయిన్ రియా మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమాలో నటించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నన్ను బిలీవ్ చేసిన డైరెక్టర్ లోకేష్ గారికి థాంక్యూ. ఇమాన్ గారి మ్యూజిక్ కి నేను పెద్ద ఫ్యాన్ ని. ఆయన మ్యూజిక్ ఈ సినిమాల్లో ఒక మ్యాజిక్ లాగా ఉంటుంది. నవీన్ గారు అమేజింగ్ ఆయనతో కలిసి నటించడం చాలా ఆనందాన్నిచ్చింది. మంచి సినిమాని తెలుగు ఆడియన్స్ ఎప్పుడూ సపోర్ట్ చేస్తారు. ఈ మా మంచి సినిమాని కూడా ఆడియన్స్ సపోర్ట్ చేసి పెద్ద విజయాన్ని అందిస్తారని కోరుకుంటున్నాను.

అభిరామి మాట్లాడుతూ.. కొన్ని సినిమాలు గర్వంగా చెప్పుకునేలా ఉంటాయి. అలాంటి సినిమా ఇది. నేను సినిమా చూశాను డెఫినెట్గా ఆడియన్స్ కి ఇది చాలా కొత్త ఎక్స్పీరియన్స్ ఇస్తుంది. మా టీమ్ అందరికీ కంగ్రాజులేషన్స్. ఈ సినిమా తెలుగు తమిళ్లో ఒక వైల్డ్ ఫైర్ లాగా మారుతుందని భావిస్తున్నాను. నవీన్ చంద్ర గారికి సినిమా అంటే చాలా ఫ్యాషన్. ఆయన ఫ్యూచర్లో చాలా గొప్ప స్థాయికి వెళ్తారని భావిస్తున్నాను. ఇది చాలా మీనింగ్ ఫుల్ మూవీ దయచేసి అందరూ థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను.

క్రియేటివ్ ప్రొడ్యూసర్ ప్రభు సాల్మన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. నా మనసుకి చాలా దగ్గరైన సినిమా ఇది. ఇందులో నవీన్ గారు చేసిన క్యారెక్టర్ వెరీ చాలెంజింగ్. నేను సినిమా చూశాను. చాలా ఎంజాయ్ చేశాను. ఆడియన్స్ కి కూడా చాలా నచ్చుతుంది. ఈ సినిమానే మాట్లాడుతుంది. సినిమా విజువల్ ట్రీట్ గా ఉంటుంది. తప్పకుండా చాలా ఎంజాయ్ చేస్తారు.

మ్యూజిక్ డైరెక్టర్ డి ఇమాన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ సినిమా సాంగ్స్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ చేయడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. దాదాపు 100కు పైగా సినిమాలు చేశాను. కానీ ఇదే నా ఫస్ట్ క్రైమ్ థ్రిల్లర్. డైరెక్టర్ ఎంత అద్భుతంగా ఈ కథ చెప్పారు అంతే అద్భుతంగా స్క్రీన్ మీదకు వచ్చింది. ఈ సినిమా తెలుగు తమిళ్లో వండర్ క్రియేట్ చేస్తుందని నమ్ముతున్నాను'అన్నారు

డైరెక్టర్ శ్రీకాంత్ నాగోతి మాట్లాడుతూ.. ఈ సినిమా ట్రైలర్ చాలా ఎక్సైటింగ్ గా ఉంది. నవీన్ ఏ సినిమా చేసినా అందులో చాలా మంచి కంటెంట్ ఉంటుంది. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్ ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

డైరెక్టర్ విశ్వనాథ్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నవీన్ గారు ఒక క్యారెక్టర్ లో చాలా ఇంటెన్స్ గా ఉండే యాక్టర్. ఈ సినిమా ట్రైలర్ చూసిన తర్వాత ఖచ్చితంగా ఇది వన్ ఆఫ్ ద బిగ్గెస్ట్ హిట్ సినిమా అవుతుందని నమ్మకం కలిగింది. నవీన్ గారు తన పని చేసిన డైరెక్టర్స్ కి చాలా హెల్ప్ ఫుల్ గా ఉండే యాక్టర్. ఈ సినిమా నవీన్ కెరీర్ లో బిగ్గెస్ట్ హిట్ అవుతుంది. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్.

డైరెక్టర్ అనిల్ విశ్వనాథ్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం ఈ టైటిల్ చూడగానే ఇది కాన్సెప్ట్ సినిమా అని అర్థం అవుతుంది. ట్రైలర్ అదిరిపోయింది. ఈ సినిమా చూడ్డానికి ఈగర్ గా ఎదురుచూస్తున్నాను. నవీన్ గారు అద్భుతమైన యాక్టర్ ఈ సినిమాతో మరోసారి మ్యాజిక్ చేయబోతున్నారు. తప్పకుండా ఈ సినిమా చాలా పెద్ద మ్యాజిక్ క్రియేట్ చేస్తుందని నమ్ముతున్నాను.

డైరెక్టర్ సాయి రాజేష్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నవీన్ చంద్ర గారికి నవీన్ చంద్ర గారంటే నాకు చాలా గౌరవం. ఆయన గ్రేట్ యాక్టర్. ఒక రైటర్ క్యారెక్టర్ రాస్తున్నప్పుడు ఆయన ఊహించుకొని ఒక పాత్రని రాస్తారు. నేను చూసిన ఇండస్ట్రియల్ నేను చూసిన ఫస్ట్ బిగ్ పార్టీ కూడా ఆయన సినిమాదే. ఇమాన్ గారి మ్యూజిక్ కంటే నాకు చాలా ఇష్టం. థ్రిల్లర్ జోనర్ అంటే నాకు చాలా ఇష్టం ఈ సినిమా చాలా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను.

రైటర్ లక్ష్మీ భూపాల మాట్లాడుతూ.. బ్రదర్ నవీన్ చంద్ర అందాల రాక్షసి ఫంక్షన్ తర్వాత తన సినిమాక వేడుకకు రావడం ఇదే మొదటిసారి. ఈ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. ఇంటెన్స్ థ్రిల్లర్ అనిపించింది. నవీన్ చంద్ర చాలా వెర్సటైల్ రూల్స్ చేస్తున్నాడు. ఈ సినిమా తనకి పెద్ద సక్సెస్ ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.

లిరిక్ రైటర్ రాకేందు మౌళి మాట్లాడుతూ... ఇందులోని పాటల్ని సరికొత్తగా రాయడం జరిగింది. ఇందులో ఓ పాటని రెండు భాషల్లో కలిపి రాస్తే ఎలా ఉంటుందోనే ఆలోచనతో ఒక పాట రాయడం జరిగింది. పాట చాలా బాగా వచ్చింది. చాలా మంచి ఇంటెన్స్ థ్రిల్లర్ ఇది. డైరెక్టర్ గారు చాలా హానెస్ట్ గా తీశారు. అందరూ థియేటర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను. నా మొదటి సినిమా అందాల రాక్షసి నవీన్ గారికి రాశాను మళ్ళీ ఈ సినిమాకి రాయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.'అన్నారు. ఈ వేడుకలో సినిమా యూనిట్ సభ్యులంతా పాల్గొన్నారు.


Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756